ప్రజాశక్తి

శుక్రవారం 15 సెప్టెంబర్ 2023

8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

ఖరీఫ్ సాగు 56 శాతమే..!

రావికమతంలో బీటలు వారిన పొలం

- 91,777 ఎకరాల్లో వరి ఉడుపులు
- కొనసాగుతున్న వర్షాభావ పరిస్థితులు
- పెరుగుతున్న కరువు తీవ్రత
- తక్కువచేసి చూపే పనిలో ప్రభుత్వం
- స్వల్పకాలిక పంటల విత్తన పంపిణీలో జాప్యం
- గణనీయంగా తగ్గిన చెరుకు సాగు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలో ఖరీఫ్ పంటలు, ప్రధానంగా వరి సాగుకు దాదాపు గడువు పూర్తయింది. ఈ ఖరీఫ్‌లో 2.04 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగుకావాల్సివుండగా వర్షాభావ పరిస్థితులతో 1.13 లక్షల ఎకరాలు (56 శాతం)కే సాగు పరిమితిమైంది. అయితే కరువు తీవ్రత పెరుగుతున్నా.. లేదనిపించేలా ప్రభుత్వ ప్రయత్నాలున్నాయి. వాస్తవానికి జిల్లాలో వరిసాగు సెప్టెంబరు 10 నాటికి పూర్తికావాల్సివుంది. అప్పటికీ కాకపోతే సెప్టెంబరు 15ను తుది గడువుగా వ్యవసాయ శాఖ పరిగణనలోకి తీసుకొనేది. ఈ గడువులోపు దాదాపు వరి సాగు పూర్తయ్యేది. ఈసారి సెప్టెంబరు 14 నాటికి 91,777 ఎకరాల్లో (67 శాతం) వరి సాగైంది. ముదిరిన ఆకుతో సాగుచేసినా దిగుబడులు వచ్చే అవకాశం ఏ మాత్రమూ లేదు. అయినా ఈ నెలాఖరు వరకు సాగు నమోదు చేయాలని ప్రభుత్వం సూచించినట్లు తెలిసింది. గడువు ముగిసిన తరువాత జరిగిన సాగును లెక్కగట్టి కరువు పరిస్థితి లేదని చెప్పేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు కనబడుతోంది. అందుకనే వ్యవసాయ శాఖ ప్రతిపాదించిన స్వల్పకాలిక పంటల విత్తనాలు ఇవ్వకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. ఉడుపులు జరిగిన 91,777 ఎకరాల్లో జలాశయ కాలువలకు అతి సమీపంలోనూ, బోర్ల దగ్గర వరి పొలాలు మినహా మిగిలిన చోట్ల వర్షాల్లేక పంటలు మిగతా 2లో..

జివిఎంసి తవ్వేసిన రహదారి ప్రాంతమిదే..

రోడ్డును తెగ్గొట్టిన జివిఎంసి

- రాకపోకలకు అంతరాయం
- ప్రత్యామ్నాయ దారి లేకుండా చేశారంటూ స్థానికుల మండిపాటు
- భువనేశ్వరి కాలనీ, ముసలయ్యపాలెం ప్రాంతాలకు తప్పని అవస్థలు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

జివిఎంసి చేపడుతున్న అభివృద్ధి పనులు ఒంటెత్తు పోకడలతో సాగుతుండడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. నగరంలోని 8వ వార్డు పరిధిలోగల భువనేశ్వరి కాలనీ, ముసలయ్యపాలెం ప్రాంతంలో ప్రధాన రహదారిని అకస్మాత్తుగా అధికారులు తెగ్గొట్టేశారు. ఉదయం లేస్తే ఎండాడ, సాగర్‌నగర్ ప్రాంతాలకు, ఆర్టీవో లే అవుట్ పరిసరాల నుంచి మిగతా 2లో..

నేటి నుంచి వైశాఖి నృత్యోత్సవాలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి 17 వరకూ తలపెట్టిన వైశాఖి నృత్యోత్సవ సంబరాలు శుక్రవారం ప్రారంభంకానున్నాయి. ఈ సందర్భంగా ఫెస్టివల్ డైరెక్టర్ బిఆర్.విక్రమ్ కుమార్ (గౌడ్) తాము అందించే పురస్కార వివరాలను ప్రకటించారు. క్లాసికల్ మాస్ట్రోగా అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన కూచిపూడి, జానపద నాట్య నిపుణులు, కొరియోగ్రాఫర్ కళారత్న కెవి.సత్యనారాయణను వైశాఖీ జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించనున్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుండి కూచిపూడి నాట్యంలో పిహెచ్‌డి పట్టా పొందిన డాక్టర్ కాజా వెంకట సుబ్రహ్మణ్యంను వైశాఖీ ఎక్సెలెన్స్ అవార్డు-2023తో ప్రశంసించనున్నారు.

యుటిలిటీస్ యూనిట్లను ఉక్కు యాజమాన్యమే నడపాలి

అభివాదం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఉక్కునగరం : వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో యుటిలిటీస్ విభాగంలో ఎఎస్‌పి 7, 8 యూనిట్లను స్టీల్‌ప్లాంట్ యాజమాన్యమే నడపాలని స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ డిమాండ్ చేశారు. సమస్యపై గురువారం స్టీల్ సిఐటియు తన మిత్రపక్షాలతో కలిసి స్టీల్ యుటిలిటీస్ విభాగం కార్యాలయం వద్ద ధర్నా చేపట్టింది. పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని యాజమాన్యానికి వ్యతిరేకంగా నినదించారు. ఈ ధర్నానుద్దేశించి అయోధ్యరామ్ మాట్లాడుతూ కేంద్ర మిగతా 2లో..

నీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి

▶ వార్త 5లో..

పరిశ్రమల భద్రతకు పటిష్ట చర్యలు

▶ వార్త 5లో..

బాలలకు సైన్స్‌పై అవగాహన కీలకం

▶ వార్త 2లో..

ఇంజనీర్స్‌డే శుభాకాంక్షలు

ఇంజనీర్స్‌డే శుభసందర్భంగా సహచర ఇంజనీర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు

ఆర్.రమేష్
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
APEPDCL భీమునిపట్నం సబ్ డివిజన్

యు.శకరయ్య
ఎ.ఇ.
APEPDCL భీమునిపట్నం

బొట్ట రవి
ఎ.ఇ.ఇ.
APEPDCL చిట్టివలస టౌన్

జె.రాము
ఎ.ఇ.ఇ.
APEPDCL చిట్టివలస రూరల్

శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

బాధ్యతల స్వీకరణలో సిపి రవిశంకర్ అయ్యర్

▶ వార్త 2లో..

Engineer's Day Greetings

ఇంజనీరింగ్ వృత్తికే భాష్యం పలికిన మహనీయులు, భావి భారత ఇంజనీర్ల స్ఫూర్తి ప్రదాత, భారతరత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి, జయంతి సందర్భంగా ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు

పి.ప్రసాదరావు
చీఫ్ ఇంజనీర్, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ

ది చోడవరం కో-ఆపరేటివ్ సుగర్స్ లిమిటెడ్
గోవాడ, చోడవరం మండలం

మొదటి పేజీ తరువాయి..

ఖరీఫ్ సాగు 56 శాతమే..!

ఎండిపోతున్నాయి.

పొలాలు కొర్నువుంచలేక ఏ మాత్రం వాన పడినా కాల పరిమితి దాటిన ఆకుతో రైతులు ఉడుపులు చేస్తున్నారు. ఆ ఉడుపులతో వాస్తవానికి రైతుకు పెట్టుబడి ఖర్చు పెరగడం తప్ప పంట దిగుబడి వుండదు. ప్రభుత్వం కిందిస్థాయి పరిస్థితిని పరిగణనలోకి తీసుకోకుండా కరువు లేదనిపించేందుకు అవసరమైన లెక్కలకు ప్రాధాన్యతనిస్తూ కరువు పరిస్థితిని తక్కువచేసి చూపే ప్రయత్నం చేస్తోంది. ఈ నెల 14 నాటికి జిల్లా సాధారణ సగటు వర్షపాతంలో - 13 శాతం లోటువుంది. నాతవరం, కె.కోటపాడు, అనకాపల్లి, మాకవరపాలెం, మునగపాక, అచ్యుతాపురం, యలమంచిలి, నక్కపల్లి, పాయకరావుపేట, రాంబిల్లి మండలాల్లో వర్షపాతం లోటు కొనసాగుతోంది. గతేడాది కంటే ఈ ఏడాది పంట సాగు తక్కువగా వుంది. ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 2.04 లక్షల ఎకరాలకు 2021 సెప్టెంబరు 14 నాటికి 1.60 లక్షల ఎకరాలు, 2022లో 1.67 లక్షల ఎకరాల్లో సాగు నమోదుకాగా 2023 సెప్టెంబరు 14 నాటికి 1.13 లక్షల ఎకరాల్లోనే వివిధ పంటలు సాగవుతున్నాయి. గతేడాది కంటే ఈ ఖరీఫ్‌లో పంటల సాగు 53,459 ఎకరాలు తగ్గింది. జిల్లాలో వరి సాధారణ విస్తీర్ణం 1.36 లక్షల ఎకరాలకుగాను 2021 సెప్టెంబరు 14 నాటికి 1.09 లక్షల ఎకరాలు, 2022లో 1.22 లక్షల ఎకరాల్లో సాగు నమోదైంది. ఈ ఏడాది ఇదే కాలానికి 91,777 ఎకరాల్లో వరి పంట రైతులు వేశారు. చెరుకు 60 వేల ఎకరాల్లో సాగుకావాల్సివుండగా 2021లో 44 వేల ఎకరాలు, 2022లో 39,260 ఎకరాలు, 2023లో 19,377 ఎకరాలకు తగ్గుతూ వచ్చింది. వర్షాభావ పరిస్థితులకు తోడు మూడు సహకార సుగర్ ఫ్యాక్టరీలు మూసేయడం, మద్దతు ధర లేకపోవడం, సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో చెరుకు సాగు జిల్లాలో గణనీయంగా తగ్గింది.

మూడేళ్లలో సెప్టెంబర్ 14 నాటికి ఖరీఫ్‌లో సాధారణ విస్తీర్ణం, సాగు వివరాలు (ఎకరాల్లో)

పంటలు	సాధారణ విస్తీర్ణం	2021	2022	2023
వరి	1,36,460	109,657	1,22,642	91,777
ఇతర పంటలు	5,062	3,177	3,302	1935
నూనె గింజలు	2,782	2,942	1817	737
వాణిజ్యపంటలు	60,675	44,237	39,547	19,400
మొత్తం	**2,04,979**	**1,60,013**	**1,67,308**	**1,13,849**

రోడ్డును తెగ్గొట్టిన జివిఎంసి

తమ అవసరాలు తీర్చుకోడానికి వెళ్లే ప్రజలు రెండు రోజులుగా తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు. వేల సంఖ్యలో కూలీలంతా ఈ ప్రాంతాల నుంచి నగరంలోకి వివిధ పనుల కోసం నిత్యం వెళ్తుంటారు. వారికీ అవస్థలు తప్పడం లేదు.

తాజాగా జివిఎంసి అధికారులు కొత్త కల్వర్టు, కాలువలో భారీ పైపుల నిర్మాణం కోసం ఈ రోడ్డును తవ్వేశారు. కనీసం ఒక మనిషి కూడా రావడానికి, వెళ్లడానికి తోవ లేకుండా చేసేశారు. ఇక్కడ పిల్లలను మేరీస్టెల్లా, సెయింట్ జేమ్స్, గుడ్లవానిపాలెంలోని స్కూళ్లకు అధికంగా పై ప్రాంతాల నుంచి పంపించేవారు తాజాగా నానా అవస్థలకు గురౌతున్నారు. చుట్టూ తిరిగి రాలేకపోతున్నామని మహిళలంతా ఆవేదన చెందుతున్నారు. ఎన్నిరోజులకు పూర్తవుతుందో తెలియదని, నెలల తరబడి ఇలా అవస్థలు పడటమేనా అని వాపోయారు. కనీసం తమ ప్రాంతాలకు ఎలాంటి సమాచారాన్నీ స్థానిక సచివాలయ సిబ్బంది ఇవ్వలేదంటున్నారు. రోడ్డు తీసేశాక దిగువ నుంచి వెళ్తున్న భారీ కాలువ వల్ల దుర్వాసన వస్తోందని, త్వరితగతిన పునరుద్ధరణ పనులు చేపట్టాలని కోరుతున్నారు.

జివిఎంసి ఇంజనీరింగ్ సిబ్బంది ఏమంటున్నారంటే ?

ప్రజలకు ప్రస్తుతం అసౌకర్యం కలుగుతున్న మాట నిజమేనని, ఆ దారి దిగువన భారీగా కాలువ ఉండడంతో వంతెన పాతదైనందున ఎప్పుడైనా భూమిలోకి కుంగిపోతే పెద్ద ప్రమాదమే జరిగే అవకాశాలున్నాయని జివిఎంసి ఇంజినీరింగ్ సిబ్బంది చెబుతున్నారు. అయితే ప్రజలకు ముందుగా తెలియజేయలేకపోయామని వర్క్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. నెల రోజుల్లోపే ఇక్కడ రోడ్డును పునరుద్ధరిస్తామని చెప్పారు.

IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT: GAJUWAKA
O.S.44/2022

Between:
CANARA BANK, Duvvada Branch, Visakhapatnam, Rep. by its Branch Manager ...Plaintiff
And
M/s. Vigneswara Enterprises & 3 others ...Defendants

SUMMONS

To,
D-3: Smt. Uttaravilli Aliveni, W/o. Gantyada Venkata Ramana, R/at D.No.6-66-8/4, Srinivasa Nagar, China Gantyada, Gajuwaka-530026.
D-4: Sri Gantyada Venkata Ramana, S/o. G.Satyam, R/at D.No.6-66-8/4, Srinivasa Nagar, China Gantyada, Gajuwaka-530026.

Take notice that, the above named plaintiff instituted the above suit against you under Order VII Rule (1) read with section 26 of Civil Procedure Code for suit claim. You are hereby summoned to appear in the above Court in person or by Pleader duly instructed and able to answer all material questions relating to the above suit on the day **13-10-2023 at 10:30 A.M.** Take notice that in default of your appearance on that day and hour, the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

(By Order of the Hon'ble Court)
G.V.S. PURUSHOTHAMA RAO,
Advocate, Visakhapatnam.

పలు ప్రాంతాల్లో ఎంపీ ఎంవివి పర్యటన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : తూర్పు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో విశాఖ ఎంపీ, వైసిపి తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి.సత్యనారాయణ గురువారం పర్యటించారు. 16వ వార్డులో నూతన పింఛన్లు పంపిణీ చేశారు. 18వ వార్డులో పర్యటించి స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. 28వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు టిఎస్ఆర్ పుట్టినరోజు వేడుకలు

ఎంవిపి.కాలనీ : కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ టి.సుబ్బిరామిరెడ్డి తన పుట్టినరోజు వేడుకలను శుక్రవారం సిరిపురం సమీపంలోని తన బంగ్లాలో జరుపుకోనున్నట్లు ఆయన వ్యక్తిగత కార్యదర్శి ఎస్‌కె.బాషా గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

బాధ్యతల స్వీకరణలో సిపి రవిశంకర్ అయ్యర్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ

విశాఖ నగరంలో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా ముందుకెళ్తానని విశాఖ నూతన పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్ అయ్యర్ అన్నారు. మహిళా భద్రత, ట్రాఫిక్, డ్రగ్స్ నియంత్రణ వంటి అంశాలపై దృష్టిసారిస్తానన్నారు. సిపిగా ఆయన గురువారం గత సిపి డాక్టర్ త్రివిక్రమ్ వర్మ నుంచి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. విశాఖ కార్యనిర్వాహక రాజధాని కానున్న నేపథ్యంలో సిబ్బంది కొరతను అధిగమిస్తామని, పర్యాటక, అదనపు పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు కృషి చేస్తానని, పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, సంక్షేమంపై దృష్టి సారిస్తానని అన్నారు.

విశాఖ కమిషనరేట్‌ను అదనపు ఐజి పోస్టుకు అప్‌గ్రేడ్ చేసిన నేపథ్యంలో సిబ్బందిని పెంచే విషయమై సిఎంను సంప్రదిస్తా మన్నారు.

'సెవెన్ హిల్స్' కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : సెవెన్ హిల్స్ ఆసుపత్రి కార్మికుల డిమాండ్లను యాజమాన్యం నెరవేర్చాలని, లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హాస్పిటల్స్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు వై.రాజు హెచ్చరించారు. సెవెన్ హిల్స్ ఆసుపత్రి కార్మికుల సర్వసభ్య సమావేశం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో కార్మికులు చేస్తున్న పోరాటానికి అందులో పని చేస్తున్న ఇతర విభాగాల వారి నుంచి మద్దతు లభించిందని చెప్పారు. అయినప్పటికీ యాజమాన్యం సమస్యలు పరిష్కరించడానికి సుముఖంగా లేకపోవడం దారుణమన్నారు. సమావేశంలో సిఐటియు నగర కార్యదర్శి ఎం.సుబ్బారావు, జగదాంబ జోన్ కార్యదర్శి కెవిపి.చంద్రమౌళి, సెవెన్ హిల్స్ కార్మిక సంఘం నాయకులు నాయుడు, బాల, రాజి, సిలోమని, పద్మ, రమణ పాల్గొన్నారు.

పవన్ నిర్ణయంపై గంటా హర్షం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జనసేన కలయికతో టిడిపికి మరింత బలం పెరుగుతుందని మాజీ మంత్రి, ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. పవన్ కల్యాణ్ టిడిపి-జనసేన కలయికపై చేసిన ప్రకటన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పవన్ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. తాజా ప్రకటనతో ఇంత కాలం ఉన్న అనుమానాలు, సందేహాలు పటాపంచలు అయ్యాయని తెలిపారు. 2024లో వైసిపి సింగిల్ డిజిట్‌కే పరిమితమవుతుందన్నారు. ఇదిలా ఉండగా టిడిపి, జనసేన కలయిక నవ శకానికి నాంది అని బైరా ఫౌండేషన్ అధ్యక్షులు, ప్రముఖ వ్యాపారవేత్త బైరా దిలీప్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

బాలలకు సైన్స్‌పై అవగాహన కీలకం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విద్యార్థులకు సైన్సు పట్ల అభిరుచిని, ఆసక్తిని పెంచి వారిలో శాస్త్రీయ వైఖరులు పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.చంద్రకళ అన్నారు. జిల్లా విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి ఆధ్వర్యంలో జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ఒకరోజు అవగాహన కార్యక్రమం గురువారం ఎవిఎన్ కాలేజీలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్సు పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. జిల్లాలోని మేనేజ్‌మెంట్లకు చెందిన ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి 150 మంది ఉపాధ్యాయులు హాజరైన ఈ కార్యక్రమంలో సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్ బి.శ్రీనివాసరావు, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గౌరీ శంకరరావు, ఆప్ కాస్ట్ జిల్లా కో-ఆర్డినేటర్ పి.రాజారావు, ఎవిఎన్.కాలేజీ ప్రిన్సిపాల్ సింహాద్రి నాయుడు పాల్గొన్నారు.

894వ రోజుకు ఉక్కు జెఎసి దీక్షలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : పోరాటాల ద్వారానే స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోగలమని చిల్లర వర్తకుల సంఘం (ఎఐటియుసి) అధ్యక్షులు ఎస్‌కె.రహిమాన్ అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు గురువారానికి 894వ రోజుకు చేరాయి. దీక్షల్లో చిల్లర వర్తకులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్లలో అన్ని రంగాలనూ నాశనం చేసిందని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో బిజెపిని ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం.మన్మథరావు, చిల్లర వర్తక సంఘం నాయకులు పి.అప్పారావు, కె.అచ్యుతరావు, ఎం.రాము, టి.నర్సింగరావు పాల్గొన్నారు.

మున్సిపల్ సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఈ నెల 16 నుంచి తలపెట్టిన మున్సిపల్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు పి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. జోన్ 5 సూయజ్ ఫారం డ్రైవర్లతో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యలను పరిష్కరించనందునే సమ్మెకు వెళ్తున్నట్టు తెలిపారు. అనాదిగా వస్తున్న వారసత్వ పోస్టులను కార్మికుల బిడ్డలకే ఇవ్వాలన్నారు. కనీస వేతనాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

యుటిలిటీస్ యూనిట్లను ఉక్కు యాజమాన్యమే నడపాలి

(మొదటి పేజీ తరువాయి..) ప్రభుత్వ ఆదేశాలతో స్థానిక స్టీల్ యాజమాన్యం విభాగాల వారీగా ప్రైవేట్‌కు అమ్మాలని ప్రయత్నిస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. గతంలో స్టీల్‌ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడిపించిన ఘనత అధికారులతో పాటు కార్మిక వర్గానికి ఉందని, దీన్ని అపహాస్యం చేయాలని చూస్తే వారిని ఉపేక్షించబోమని అన్నారు. ప్రస్తుత ప్రయత్నాలను తక్షణం ప్లాంట్ యాజమాన్యం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సంఘం ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి మాట్లాడుతూ స్థానిక స్టీల్ యాజమాన్యానికి గుర్తింపు యూనియన్ సాగిలపడి అడుగులకు మడుగులొత్తుతోందని విమర్శించారు. ఉద్యమానికి సంఘీభావంగా విచ్చేసిన మిగిలిన కార్మిక సంఘాలను అభినందించారు. సంఘం అధ్యక్షులు వైటి.దాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు మిత్రపక్షాల ప్రతినిధులు డివి.రమణారెడ్డి, డి.సురేష్ బాబు, సిహెచ్.సన్యాసిరావు మాట్లాడారు. కార్మిక సంఘాల ప్రతినిధులు దాలినాయుడు, వరసాల శ్రీనివాస్, బొడ్డు రమణ, పరంధామయ్య, స్టీల్ సిఐటియు ఒప్పంద కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ ధర్నాకు మద్దతు తెలిపారు. అనంతరం విభాగాధిపతి ఎస్ఆర్.రవికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పి.శ్రీనివాసరాజు, బి.అప్పారావు, కె.గంగాధర్, యు.వెంకటేశ్వర్లు, పుల్లారావు, కెవి.సత్యనారాయణ, బి.మహేష్, మిత్రపక్షాల ప్రతినిధులు శంకరరావు, ప్రకాష్‌రావు, యుటిలిటీస్ విభాగం ప్రతినిధులు రమణమూర్తి, ఎస్.సత్యనారాయణ, ఎ.కనకరాజు, వెంకటలక్ష్మి, చంద్రశేఖర్, త్రినాథ్, స్టీల్ సిఐటియు ఒప్పంద కార్మిక సంఘం అధ్యక్షులు జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహారాజా శ్రీ భీమునిపట్నం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జివారి న్యాయస్థానములో
IA.No. 255/2021 in OS.31/2003
Between
Iynapurapu Ganga Bhavani and another Petitioners/Plaintiff
And
1) Tedlapu Suri Krishna and 5 others ...Respondents/Defendants
7) Swarnapudi Venkata Rama Kishore ...Respondent/Proposed defendant No.7
NOTICE TO RESPONDENT NO.7
స్వర్ణపూడి వెంకట రామకిషోర్
S/o.స్వర్ణపూడి భవాని, రామాలయం దరి, బోయపాలెం గ్రామం, ఆనందపురం మండలం, విశాఖపట్నం జిల్లా.

పై వాజ్యములలో 6వ ప్రతివాది అయిన స్వర్ణపూడి భవాని గారు కాలంచేసి నందున, చట్టరీత్యా మీరు వారసులు అయినందున, మిమ్ములను పై వాజ్యములో 7వ ప్రతివాదిగా చేర్చుటకు, వాదులు IA.255/2021 అను పిటిషన్ దాఖలు చేసియున్నారు సదరు, వాజ్యమును మీ హాజరు మరియు విచారణ నిమిత్తము శ్రీ కోర్టు వారు తేది. 27-09-2023 నాటికి వాయిదా వేసి యున్నారు. కావున పై పేర్కొన్న శ్రీ కోర్టు వారి ముందు ఉదయం గ.10.30 ని॥లకు మీరు వ్యక్తిగతంగా గాని ప్లీడర్ ద్వారా గాని హాజరు కావలెను, లేని యెడల శ్రీ కోర్టు వారు మీపై పరోక్షంగా నిర్ణయం చేయబడును.

//గౌరవనీయ న్యాయస్థానము వారి ఆదేశము మేరకు//
M.S.GOUTAM
Advocate, Bheemunipatnam
Cell : 9949387480
Visakhapatnam, Dt. 13-09-2023

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.47/2021

Between :
CANARA BANK (erstwhile Syndicate Bank)
Seethammadhara Branch, Visakhapatnam, Rep. by its Branch Manager ...Plaintiff-Bank
And:
Ramolu Srinu & another ...Defendants

SUMMONS

To,
Defendant No.2:
K. Chinna Rao, S/o.not known, Hindu, Aged about 40 years, R/at D.No.5-2-190, Pedajalaripeta, Pedawaltair, Visakhapatnam-530017.

Please take notice that the above named plaintiff-Bank has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **04-10-2023** for your appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **04-10-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
K. DAKSHINA MURTHY (K.D.M),
Advocate, Visakhapatnam.

ఘనంగా హిందీ దివస్

హిందీ ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న

ప్రజాశక్తి - యంత్రాంగం

యలమంచిలి : స్థానిక రైల్వే స్టేషన్‌రోడ్డు జిల్లా పరిషత్ హైస్కూల్లో హిందీ దివస్ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.పద్మావతి, కొణతాల విశ్వేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు. మండలంలోని పురుషోత్తపురం హైస్కూల్లో హిందీ ఉపాధ్యాయురాలు నజీన్ ఆధ్వర్యంలో హిందీ దివస్ నిర్వహించారు. కార్యక్రమంలో మల్లిపాటి సత్యనారాయణ, ఎస్ నానిబాబు, కె.సుధారాణి, సిహెచ్. నాగరత్నం, బి.అనురాధ, జి.సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

పరవాడ : మండలంలోని సంస్కృతి గ్లోబల్ స్కూల్లో హిందీ భాషా దినోత్సవం నిర్వహించారు. హిందీ భాష గొప్పతనంపై పద్య, గేయ, నాట్య, కథ, కవిత, నాటకం రూపంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్.సీతలక్ష్మి, ఉపాధ్యాయులు సుబ్బలక్ష్మి, రేణుక, భారతి, రామన్ కౌర్, పాఠశాల సీఈఓ కె.నిశంత్, కోఆర్డినేటర్ రామలక్ష్మి పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం

ప్రజాశక్తి -రోలుగుంట:రోలుగుంట ఉన్నత పాఠశాలలో గురువారం మన జాతీయ భాష హిందీ భాషోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు ఎస్‌కె.రెహనాబేగంను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు హిందీ భాషా ప్రాధాన్యతను తెలియజేశారు. విద్యార్థులందరూ మన జాతీయ భాష హిందీని జాగృతి చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

రేవిడిలో జాతీయ బాషా దినోత్సవం

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని రేవిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ బాషా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు విశినగిరి శంకరావు ఆధ్వర్యాన ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను వైసిపి మండల అధ్యక్షులు కోరాడ లక్ష్మణరావు ద్వారా అందజేశారు. పాఠశాలకు రూ.16 వేలు విలువ చేసే లౌడ్ స్పీకర్లను అందించారు. 2023-24 ఏడాదిలో పదికి పది పాయింట్లు సాధించిన పదో తరగతి విద్యార్థులకు బహుమతులు అందిస్తామని ప్రకటించారు. నిరుపేద విద్యార్థుల పైచదువుకు సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎంపిటిసి ఎస్.సూరప్పడు, ఎం.అప్పారావు, కె.శ్రీను, సూర్యనారాయణ, ఎం.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

డైట్‌లో హిందీ దివస్

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ డైట్‌లో గురు వారం హిందీ దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా డైట్ ప్రిన్సిపల్ ఎల్.సుధాకర్ మాట్లాడుతూ, భిన్న సంస్కృతులు, భాషలు, నాగరికతకు నెలవుగా ఉన్న భారత దేశంలో హిందీ భాష అవసరాన్ని నొక్కి చెప్పారు. వైస్ ప్రిన్సిపల్ జి.రవి మాట్లాడుతూ, హిందీ భాషలో చాలా మాండలికాలు కనిపిస్తాయన్నారు. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో హిందీ నాల్గో స్థానంలో నిలిచిందని తెలిపారు. మొదటి స్థానంలో ఇంగ్లీష్, రెండో స్థానంలో స్పానిష్, మూడో స్థానంలో మాండరిన్ భాషలు ఉన్నట్లు వివరించారు. ఛాత్రోపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు

భీమిలి డైట్‌లో హిందీ దివస్‌లో ఛాత్రోపాధ్యాయులు అధ్యాపకులు

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో శ్రీ ప్రకాష్ విద్యార్థి మృతి

ప్రజాశక్తి -పాయకరావుపేట: రోడ్డు ప్రమాదంలో పాయకరావుపేట వీవర్స్ కాలనీకి చెందిన శ్రీ ప్రకాష్ పాఠశాల విద్యార్థిని మృతి చెందినట్లు ఎస్సై జోగారావు తెలిపారు. పోలీసుల కథనం మేరకు.. పాయకరావుపేట గ్రామానికి చెందిన పిన్నింటి సురేష్ కుమార్ తన కుమార్తె పిన్నింటి హరిని గురువారం ఉదయం 9 గంటల సమయంలో శ్రీ ప్రకాష్ పాఠశాలకు మోటార్ సైకిల్ పై తీసు కెళుతుండగా శ్రీ ప్రకాష్ జంక్షన్ దగ్గరలో తుని నుండి నామవరం వెళుతున్న లారీ వెనక నుండి ఢీకొంది. దీంతో, పిన్నింటి హరిణి లారీ టైర్ కింద పడటంతో తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలు బంధువులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్ చేసినట్లు ఎస్సై జోగారావు తెలిపారు.

వినాయక ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-మధురవాడ, చోడవరం : వినాయక చవితి మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని పిఎం.పాలెం పోలీసుస్టేషన్ సిఐ వై.రామకృష్ణ తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠ, నిమజ్జనం సమయంలో వాహనం నడిపే డ్రైవర్ మద్యం తాగకుండా, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మండపాల వద్ద, ఊరేగింపు సమయంలో రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలను చేయకూడదని తెలిపారు. దీపారాధన, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శబ్ద కాలుష్యం, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఊరేగింపు సమయంలో అశ్లీల నృత్యాలు, ప్రదర్శనలు, బాణసంచా పేలుళ్లు ఏర్పాటుచేస్తే నిర్వాహకులపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్దేశించిన సమయాల్లో నిమజ్జన ఊరేగింపు ప్రారంభించి, పూర్తి చేయాలన్నారు.

చోడవరం : వినాయక మండపాలకు అనుమతులు తప్పనిగా తీసుకోవాలని చోడవరం సిఐ బి శ్రీనివాసరావు తెలిపారు. మండపాలు ఏర్పాటు చేసుకునేవారు ఇతరులు ఎవరికి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు. ముందుగా స్టేషన్ ఆఫీసర్ అనుమతులు తీసుకుని మండపాలు నిర్వహణ చేపట్టాలన్నారు. పెద్ద పెద్ద సౌండ్ కలిగిన స్పీకర్లను ఏర్పాటు చేయకూడదని సూచించారు. కమిటీగా ఏర్పడ్డవారు స్టేషన్లో తమ పేర్లు నమోదు చేయించుకోవలసి ఉంటుందన్నారు. అశ్లీలమైన డాన్సులు పెద్ద పెద్ద శబ్దాలు ఉండకూడదని స్పష్టం చేశారు.

6255 ఎకరాల్లో వరి సాగు

ప్రజాశక్తి-పద్మనాభం : ఈ ఏడాది ఖరీఫ్‌లో 6255 ఎకరాల్లో వరి సాగు జరిగిందని మండల వ్యవసాయశాఖాధికారి ఎంవి.చలం తెలిపారు. అన్ని గ్రామాల్లో ఉన్న రైతులు పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు 2400 ఎకరాల్లో పంట నమోదు జరిగిందని, ఇంకా 3855 ఎకరాల్లో రైతులు పంట నమోదు చేయించుకోలేదని తెలిపారు. ఈ నెల 20వ తేదీలోగా నమోదు చేసుకోవాలని కోరారు. రైతు భరోసా కేంద్రలకు వెళ్లి వేసిన వరి రకం వివరాలను కూడా తెలపాలని సూచించారు. ప్రస్తుతం యూరియా మద్ది, పద్మనాభంలో 40 టన్నులు, పొట్నూరులో 6 టన్నులు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. డిఏపి తునివలసలో 15 టన్నులు, రేవిడిలో 10 టన్నులు ఉందని తెలిపారు.

డ్రోన్‌తో బహుళ ప్రయోజనాలు

ప్రజాశక్తి -తగరపువలస : డ్రోన్ వినియోగం ద్వారా బహుళ ప్రయోజనాలు ఉన్నాయని ఆత్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆశా దేవి రైతులకు స్పష్టం చేశారు. భీమిలి మండలం తాటితూరు, వేములవారి కల్లాల్లో డ్రోన్ వినియోగంపై ఆత్మా ఆధ్వర్యాన పంట పొలంలో గురువారం ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆశాదేవి మాట్లాడుతూ, ప్రస్తుత పంటల సాగులో పెరుగుతున్న కూలి ఖర్చులు తగ్గించుకునేందుకు, ఎకరా పొలంలో 15 నిమిషాల్లో పిచికారి చేయొచ్చని చెప్పారు. ఈ పరికరం ఖరీదు రూ.6 నుంచి 10 లక్షల వరకు ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం రాయితీ పై రైతులకు అందిస్తుందని అన్నారు. డ్రోన్ పైలట్‌గా చదువుకున్న యువకులను ఎంపిక చేస్తామని, వీరికి గుంటూరులో శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.విజయప్రసాద్, జిల్లా వనరుల కేంద్రం, అసిస్టెంట్ డైరెక్టర్ చదవుల సుబ్రమణ్యం, వ్యవసాయ శాఖ అధికారులు సిహెచ్.సురేష్, బి.శివకోమలి, విఎఎ బి.స్వాతి పాల్గొన్నారు.

టెక్నాలజీ కంటే వ్యక్తిగత నైపుణ్యం కీలకం

గీతంలో ఐబిఎమ్ అసోసియేట్ డైరెక్టర్ ప్రసన్న

ప్రసన్న మెహర్ నోరిని సత్కరిస్తున్న గీతం ప్రతినిధులు

ప్రజాశక్తి -మధురవాడ : ప్రస్తుత డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానం కంటే యువత వ్యక్తిగత నైపుణ్యాలే వారికి అవకాశాలను సాధించడంలో కీలక పాత్ర పోషించ నున్నాయని ప్రముఖ ఐటి సంస్థ ఐబిఎమ్ ఇండియా అసోసియేట్ డైరెక్టర్ ప్రసన్న మెహర్ నోరి పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యాన గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. నైపుణ్యాలు గల యువత ప్రత్యేకించి సంస్థల్లో పనిచేయడం కంటే స్వేచ్ఛగా వివిధ కంపెనీలకు పనిచేయడానికి ఆసక్తి చూపుతున్నారని, ముఖ్యంగా ఈ రకమైన "గిగ్ వర్కర్లు" ప్రపంచ వ్యాప్తంగా 1.6 మిలియన్ల వరకు ఉన్నారని తెలిపారు. డేటా సైన్స్, కృత్రిమ మేధ, మొబైల్ డెవలప్‌మెంట్, గ్రాఫిక్ డిజైన్, కన్సల్టింగ్, ఫైనాన్స్ తదితర రంగాలలో గిగ్ వర్కర్లు పెరుగుతున్నారని చెప్పారు. డిజిటల్ రంగంలో వస్తున్న మార్పులు గురించి వివరించారు. పెద్ద సంస్థలు సహితం చిన్న సంస్థల విజయాల నుంచి పాఠాలు నేర్చుకుంటున్నాయన్నారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె. నాగేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ వి.శ్రీనివాస్, కార్యక్రమ కో-ఆర్డినేటర్ సింహాద్రిరాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు నేలతేరు జట్టు

ప్రజాశక్తి-ఆనందపురం : ఈషా ఫౌండేషన్ నిర్వహించిన జిల్లాస్థాయి మహిళల త్రో బాల్ పోటీలలో విశాఖ జిల్లా తరపున పాల్గొన్న ఆనందపురం మండలం లోడగలవానిపాలెం పంచాయతీ, నేలేరు గ్రామం జట్టు ప్రథమ బహుమతి గెలుచుకుంది. వీరు రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలలో పాల్గొంటారు. 15వ ఈషా గ్రామోత్సవాలలో భాగంగా జిల్లాస్థాయిలో మహిళల త్రో బాల్‌లో ప్రథమ స్థానంలో నిలిచి ఐఎఎస్ అధికారి ఈషా ద్వారా బహుమతులు అందుకున్నారు. వీరు ఈ నెల 22, 23 తేదీలలో కోయంబత్తూర్‌లో రాష్ట్రస్థాయిలో జరగనున్న త్రో బాల్ పోటీల్లో పాల్గొంటారు. త్రో బాల్ పోటీలలో జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయిలో స్థానం సంపాదించిన టీం సభ్యులను లోడగలవానిపాలెం సర్పంచ్ లోడగల రాజేశ్వరి, రమణ ఆధ్వర్యాన గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు పాండ్రింకి అప్పారావు, ఎంపిటిసి సభ్యులు రైతు శ్యామల, వెంకట్రావు, బంక కృష్ణంనాయుడు, ఈగల నాగరాజు, రౌతు అప్పలరాజు, బంక కనకరత్నం , గుసిడి రాంజీ, బి కుమారి, కనకరత్నం, ఆదిలక్ష్మి, గౌరి, సరోజిని ,అనూష, సౌమ్య, వందన, సుగుణ పాల్గొన్నారు

విజేతలైన నేలతేరు జట్టు సభ్యులు

అప్పన్నను దర్శించిన సిపి రవిశంకర్

ప్రజాశక్తి-సింహాచలం: విశాఖ నగర్ పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నర్ గురువారం సింహాద్రి అప్పన్నను దర్శించుకున్నారు. వీరికి ఆలయ పర్యవేక్షకులు సునీల్, త్రిమూర్తులు సాదరంగా స్వాగతం పలికారు. వీరు ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశారు. స్వామి అంతరాలయంలోనూ, గోదాదేవి సన్నిధిలోనూ, గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు ఆశీర్వదించారు. వారిని ఆలయ అధికారులు సాలువతో సత్కరించి, స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించారు. ఆయన వెంట ఎసిపి అన్నెపు నరసింహామూర్తి, గోపాలపట్నం ఎస్ఐ రామకృష్ణ ఉన్నారు.

గీతంలో స్పెయిన్ విద్యావేత్త

ప్రజాశక్తి -మధురవాడ : స్పెయిన్ దేశానికి చెందిన రామన్‌లుల్ విశ్వవిద్యాలయం ఆర్థిక వాణిజ్య నిపుణుడు, అంతర్జాతీయ విద్యా విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కార్లస్ మోస్ లెరో-స్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని గురువారం సందర్శించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ విద్యార్థులను ఉద్దేశించి ఆయన 'ప్రపంచ ఆర్థిక గమనం సవాళ్లు' అనే అంశంపై ప్రసంగించారు. రానున్న సంవత్సరాలలో ప్రపంచ జనాభా ఒక బిలియన్ పైగా వృద్ధి చెందనున్నదని తెలిపారు. దీనివల్ల ఆహార అవసరాలు 50 శాతం, శక్తి అవసరాలు 40 శాతం, నీటి అవసరాలు 30 శాతం పెరగనున్నాయని పేర్కొన్నారు. పెరుగుతున్న వాతావరణ మార్పులు, ప్రపంచ భౌగోళిక రాజకీయాలు జనాభా అవసరాలను ఏ మేరకు తీర్చగలవు అనేది ప్రశ్నగా ఉందన్నారు. పట్టణ ప్రాంతాలు నూతన వాణిజ్య అవకాశాలకు కేంద్రం కానున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా నూతన ప్రపంచీకరణ, ప్రాంతీయ కూటములు, నూతన సాంకేతిక పరిజ్ఞానం ఆర్థిక సామాజిక రంగాలలో తీసుకొస్తున్న మార్పులను ఆయన వివరించారు. గీతం వీసీ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం, రిజిస్ట్రార్ డి. గుణశేఖరన్, డీన్ అమిత్ భద్ర, ప్రొఫెసర్ కె.కిషన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న కెకె.రాజు తదితరులు

నరసింహనగర్‌లో గడపగడపకు...

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 14వ వార్డు పరిధి నరసింహనగర్ ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు, 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజుతో కలిసి ఇంటింటికీ వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వ చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల సమస్యలనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, పేద ప్రజలకు ఆర్థిక స్వాలంబన చేకూర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, రాయుడు శ్రీను, కిరణ్‌రాజు, శ్రీనివాసరాజు, బల్ల శ్రీను, కె.సత్యనారాయణ, నాని, ఈశ్వరరావు, రమణమూర్తి, షేక్ బాబ్జీ, ఎం.సునీల్, కె.చిన్న, బి.గోవింద్, వసంతల అప్పారావు, ఎస్.వెంకటేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

శిశువు దృష్టిని కాపాడిన శంకర్ ఫౌండేషన్

శిశువుకు కంటి శస్త్ర చికిత్స చేస్తున్న డాక్టర్ కృష్ణ తేజ

ప్రజాశక్తి-వేపగుంట : నెలలు నిండకుండా జన్మించిన 45 రోజుల పసికందు కంటి చూపును కాపాడానట్లు శంకర్ ఫౌండేషన్ డాక్టర్ కృష్ణ తేజ పల్లా, రెటీనా స్పెషలిస్టు డాక్టర్ జెకె.చల్లా తెలిపారు. 31 వారాల గర్భధారణ వయస్సు కలిగి, కేవలం 1006 గ్రాముల జనన బరువుతో 45 రోజుల వయసున్న శిశువు శ్వాసకోశ బాధ, సెప్టిసిమియాతో రెండు కళ్లలో ఉన్న పోస్టీరియర్ రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీతో బాధపడుతున్నట్లు గమనించామని పేర్కొన్నారు. శిశువు రెండు కళ్లకు వెంటనే ఇంట్రావిట్రియల్ యాంటీ విఇజిఎఫ్ ఇంజెక్షన్‌తో చికిత్స అందించి, అకాల శిశువు అంధత్వాన్ని పూర్తిగా నివారించగలిగామని చెప్పారు.

బిటి రోడ్డు పనులకు శంకుస్థాపనలో పాల్గొన్న ఆడారి ఆనంద్‌కుమార్

బీటీ రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి -గోపాలపట్నం : జివిఎంసి 92వ వార్డు కుమారి కల్యాణ మండపం నుంచి పెట్రోల్ బంక్ వరకు రూ.70 లక్షలతో డబుల్ రోడ్డు విస్తరణ పనుల్లో బీటీ రహదారికి పశ్చిమ నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్, జివిఎంసి కో-ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎఇ వెంకటలక్ష్మి, 91, 92వ వార్డుల వైసిపి అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, జి.అప్పలస్వామినాయుడు, నాయకులు బండారు శ్రీనివాసరావు, కంపర సత్తిబాబు, కంపర కోటేశ్వరరావు, కడిమి రామకృష్ణ, మార్కండేయ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రక్షిత మంచినీటి పథకం పనులు ప్రారంభం

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి మూడో వార్డు పరిధిలో రూ.10 లక్షలతో నిర్మించనున్న పైలట్ వాటర్ స్కీమ్ నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ఒకటో జోన్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక క్యాంప్ కార్యాలయంలో జోన్ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు

హెచ్‌పిసిఎల్ మృతులకు నివాళి

విస్ఫోటానికి 26 ఏళ్లు

ప్రజాశక్తి-ములగాడ : హెచ్‌పిసిఎల్‌లో ఘోర విస్ఫోటనంలో మృతిచెందిన కార్మికులకు సంస్థ లేబరు గేట్ వద్ద హెచ్‌పిసిఎల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన నివాళులర్పించారు. అనంతరం యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.నరేష్ అధ్యక్షతన సభ ఏర్పాటుచేశారు. సభ వద్ద మృతుల స్థూపానికి సిఐటియు మల్కాపురంజోన్ అధ్యక్ష కార్యదర్శులు కె.పెంటారావు, ఆర్.లక్ష్మణమూర్తి, నాయకులు పి.పైడిరాజు పులమాలవేశారు. ఈ సందర్భంగా ఆర్.లక్ష్మణమూర్తి మాట్లాడుతూ, హెచ్‌పిసిఎల్‌లో 1997 సెప్టెంబరు 14న ఘోర విస్ఫోటనం జరిగి 26 ఏళ్లు అయిందన్నారు. ఈ విస్ఫోటనంలో 61మంది కార్మికులు మృతిచెందారని, అనేక మంది గాయ పడ్డారని గుర్తుచేశారు. 2013లో కూలింగ్ టవర్ కూలిపోయి 28మంది మృతిచెందారని తెలిపారు. హెచ్‌పిసిఎల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. సేఫ్టీ ప్రమాణాలు పాటించడంలేదన్నారు. కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్‌చేశారు.

కాంట్రాక్టు కార్మికులకు కనీసవేతనాలు, ఇఎస్ఐ, పిఎఫ్, విస్తరణ పనుల్లో స్థానికులకు 75శాతం ఉపాధి కల్పించడంలేదని, మంచినీరు, మరుగుదొడ్ల సదుపాయాలు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజేష్, రాజు హరి, రాము, ప్రేమ్, మురళీ, విష్ణుదాస్. నీలయ్య తదితరులు పాల్గొన్నారు.

నివాళ్లర్పిస్తున్న నాయకులు, కార్మికులు

స్టీల్‌ప్లాంట్‌లో సాంప్లింగ్ సా ప్రారంభం

నూతన ఆవిష్కరణలతో ఉక్కు ఉత్పత్తి పెంచుకోవచ్చు

సిజిఎం వర్క్స్ ఇన్‌ఛార్జి ఎన్‌వి.స్వామి

సాంప్లింగ్ సా ను ప్రారంభిస్తున్న ఉక్కు అధికారులు

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్ ఎంఎంఎస్ఎం విభాగం కూలింగ్ బెడ్ ఏరియాలో సాంప్లింగ్ సా ను ఉక్కు ఇడి వర్క్స్ ఇన్‌ఛార్జి ఎన్‌వి.స్వామి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన ఎక్విప్‌మెంట్ సహాయంతో ఉత్పత్తిని మరింత పెంచుకోవచ్చన్నారు. ఇదే విభాగం ఫినిషింగ్ ఏరియాలో హైడ్రాలిక్ సిస్టమ్ కొత్తగా తయారుచేసిన ఆయిల్ శుద్ధి, స్టోరేజ్ సిస్టమ్‌ను మెయింటినెన్స్ సిజిఎం యు.శ్రీధర్ ప్రారంభించారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ, నూతన ఆవిష్కరణల వల్ల సంస్థకు ఆర్థికంగా, ఉత్పత్తి పరంగా సహాయపడవచ్చుని చెప్పారు. ఈ కార్యక్రమాలలో ఎంఎంఎస్ఎం విభాగాధిపతి సైబాల్‌సేన్, విభాగం అధికారులు కృష్ణప్రసాద్, ఎం.తివారీ, పిసి పాల్, మనోజ్ ఓరాన్, ఎం.చంద్రశేఖర్, డి.శ్రీనివాస్, బానోత్ గణేష్, కార్మిక సంఘాల నాయకులు డి.దేముడు, ఆర్.ధనరాజు, కెఆర్‌కె.రాజు, వైవి.సుబ్బారావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సెల్ టవర్ తొలగించాలని వినతి

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 76వ వార్డు పరిధి స్వతంత్రనగర్ వై జంక్షన్‌లోని సెల్‌టవర్ తొలగించాలని కోరుతూ గాజువాక జోనల్ కమిషనర్ సింహాచలానికి గురువారం సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు ఆధ్వర్యాన వినతిపత్రం అందజేశారు. సెల్ టవర్ నిర్మాణం చేపట్టొద్దని అనేకసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపారు. కాలనీ ప్రజలందరూ వ్యతిరేకిస్తున్నప్పటికీ సెల్ టవర్‌ను నిర్మిస్తున్నారని వివరించారు. తక్షణమే తొలగించకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. జోనల్ కమిషనర్‌ను కలిసిన వారిలో సిపిఎం నాయకులు ఎం.శ్రీదేవి, లక్ష్మి, స్వతంత్ర నగర్ ప్రజలు ఉన్నారు.

జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న రాంబాబు

పెదగంట్యాడలో గ్రంథాలయం నిర్మించాలి

ప్రజాశక్తి -గాజువాక : పెదగంట్యాడ పౌర గ్రంథాలయాన్ని తక్షణమే నిర్మాణం చేపట్టాలని కోరుతూ జనసేన ఆధ్వర్యాన గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా 75వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు కోన చిన్న అప్పారావు మాట్లాడుతూ, పౌర గ్రంథాలయం శిథిలావస్థకు చేరడంతో ప్రభుత్వం కూల్చివేసిందని తెలిపారు. దాని పునర్నిర్మాణానికి ప్రభుత్వం రూ.9.30 లక్షలు కేటాయించినా నేటి వరకు పనులు పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రంథాలయం సంపూర్ణ నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించి, నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బొట్టా నర్సింహారెడ్డి, అంజూరి దీపక్, నాట్ర నానిబాబు, నమ్మి లోకేష్, నామాల అర్జున్, మొల్లి మారినాయుడు, నీలాపు శ్రీనివాస్ రెడ్డి, ములకలపల్లి వంశీ, నీలాపు అప్పలరెడ్డి, కోన అప్పారావు, కోన రమణ, కేత రమేష్, మొల్లి వెంకటేశ్, మొల్లి పెంటయ్య, పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

ప్రజాశక్తి-సీతమ్మధార : అక్కయ్యపాలెం పాలబూత్ జంక్షన్‌లోని సాయిబాబా మందిరంలో షిర్డీ సాయిబాబా సంక్షేమ సంఘం ఆధ్వర్యాన గురువారం భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొణతాల రేవతీరావు, పిఎల్ఎస్ఎన్.ప్రసాద్, హరిగోపాల్ శర్మ, పెంటకోట ప్రార్థసారధి, మళ్లా సత్యనారాయణ, సరగడం నరసింగరావు, విళ్లూరి పరదామయ్య తదితరులు పాల్గొన్నారు.

'పవన్ టిడిపికి బి టీమ్'

ప్రజాశక్తి -మధురవాడ : టిడిపికి పవన్‌కల్యాణ్ పార్టీ జనసేన బి టీమ్ అని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పేర్కొన్నారు. ఎండాడలోని వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పవన్ జైలుకు వెళ్లింది పరమర్శకా, ప్యాకేజీ కోసం అని హేళన చేశారు. టిడిపి, జనసేన కలయిక కొత్త సీసాలో పాత సారాలాంటిదని ఎద్దేవాచేశారు. 2024 ఎన్నికల తర్వాత జనసేన ఎపి రాజకీయాల నుంచి కనుమరుగవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారి ప్రతినిధి కొండ రాజీవ్‌గాంధీ, రావిరెడ్డి పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి- పద్మనాభం : మండలంలోని రేవిడి పంచాయతీ ప్రాంగణంలో శుక్రవారం విశాఖపట్నం మెడికవర్ ఆసుపత్రి సహకారంతో, భీమిలి ఎస్ఒఎస్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేయనున్నారు.

పలు పాఠశాలల సందర్శన

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని టి.గొల్లలపాలెం, మూలకుద్దు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను స్థానిక ప్రభుత్వ డైట్ ప్రిన్సిపల్ ఎల్.సుధాకర్, అధ్యాపకులు జి.రవి, సోమయాజులు గురువారం సందర్శించారు. తరగతి వారీ విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళికల డైరీని పరిశీలించారు. తరగతికి తగిన విధంగా విద్యార్థుల అభ్యసనా స్థాయి లేకపోవడాన్ని గుర్తించారు. శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వర్క్ బుక్స్ దిద్దడంలో అశ్రద్ధ వద్దన్నారు.

ఘనంగా గాడిచర్ల జయంతి

ప్రజాశక్తి-సింహాచలం: అడవివరం శాఖా గ్రంథాలయంలో తొలితరం పత్రికా సంపాదకులు, గ్రంథాలయ ఉద్యమనేత గాడిచర్ల హరి సర్వోత్తమరావు జయంతిని గ్రంథాలయాధికారి నరసింహం ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. సాహూ పత్రిక అధినేత హిందూ రమణ ముందుగా గాడిచర్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వతంత్ర ఉద్యమంపై స్ఫూర్తిని కలిగేలా పత్రికల్లో రచనలు చేసేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గాడిచర్ల చిత్రపటం వద్ద నివాళి...

పరిశ్రమల భద్రతకు పటిష్ట చర్యలు

జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

ప్రజాశక్తి- అనకాపల్లి

జిల్లాలో పరిశ్రమలలో అవసరమైన భద్రతా ప్రమాణాలు పాటించేలా చూడాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన భద్రతా ప్రమాణాల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసే పరిశ్రమల్లో పూర్తి భద్రత ఏర్పాట్లు ఉండేలా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు మాక్ డ్రిల్ జరుపుతూ ఉండాలని, ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించవలసిన ముందస్తు జాగ్రత్తలు గురించి వారికి పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన ఫస్ట్ ఎయిడ్ చికిత్సపై కార్మికులకు శిక్షణ ఇవ్వాలన్నారు. అంతకుముందు గత సమావేశంలో లేవనెత్తిన అంశాలపై తీసుకున్న చర్యలు గూర్చి జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీధర్ వివరించారు. రైస్ మిల్లులతో సహా అన్ని పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నట్లు చెక్ లిస్టు ప్రకారం తనిఖీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ జెడ్ఎం త్రినాథ్, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చిన్నారావు, ఈసీబీ ఈ నాగిరెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి రమణ, ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ఇ, కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

ముత్యాల సతీష్‌ను సత్కరిస్తున్న కృష్ణ యూత్ సభ్యులు

అన్న సమారాధన

ప్రజాశక్తి -అనకాపల్లి : స్థానిక 82వ వార్డు నర్సింగరావుపేట కృష్ణ యూత్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా గురువారం అన్న సంతర్పణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు తనయుడు ముత్యాల సతీష్ హాజరయ్యారు. ముందుగా కృష్ణుడు విగ్రహాన్ని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం కృష్ణ యూత్ ఆధ్వర్యంలో ముత్యాల సతీష్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ యూత్ సభ్యులు, ఎంవీఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : మండలంలోని నేతవానిపాలెం గ్రామంలో గురువారం కృష్ణాష్టమి వేడుకలలో భాగంగా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉట్టు కొట్టే కార్యక్రమం నిర్వహించారు. యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

అడ్డాంలో పోషకాహార మాసోత్సవం

ప్రజాశక్తి - కశింకోట : మండలంలోని అడ్డాం గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సంపూర్ణ పోషకాహారం మాసోత్సవం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ చేకూరి మహేష్ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత, సూపర్ వైజర్ సుచిరత, అదిలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్త వరలక్ష్మి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

గాడిచర్లకు ఘన నివాళి

ప్రజాశక్తి-అచ్యుతాపురం : స్వాతంత్ర్య సమరయోధులు, గ్రంథాలయ ఉద్యమ నాయకుడు గాడిచర్ల సర్వోత్తమరావు జయంతి వేడుకలను అచ్చుతాపురం గ్రంథాలయంలో గురువారం ఘనంగా చేశారు. ఆయన చిత్రపటానికి గ్రంథాలయ అధికారి డి కోటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. గాడిచర్ల జీవిత వివరాలు పోరాట పట్టిమను ఆయన వివరించారు. ఈ సందర్భంగా పాఠకులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వై ప్రభా, రాజు, విజయ, సాయి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంస్కృతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ సంతానం జ్ఞాపకార్థంతో శ్రీనివాసన్ అనురాధ సౌజన్యతో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచి దాడి ఎరుకు నాయుడు ప్రారంభించారు. సుమారు 800 మంది రోగులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ నిర్మల, అశోక్, రాజా తదితర 30 మంది వరకు వివిధ వ్యాధులకు సంబంధించిన నిపుణులు రోగులను పరీక్షించారు. ట్రస్ట్ సభ్యులు విజయ్ పాపారావు, సుబ్బ చక్రవర్తి, హరి గిరి, షేక్ బాజ్, నరసింహారావు. దామోదర్ రెడ్డి, వివిఎన్.సత్య, విశ్రాంతి వీఆర్వో రాంబాబు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

నీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి

రైవాడ రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న వెంకన్న, నాయనబాబు

ప్రజాశక్తి-దేవరాపల్లి

జిల్లాలోని వివిధ నీటి ప్రాజెక్టులకు యుద్ధప్రాతిపదికన నిధులు కేటాంచి అభివృద్ధి చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న, ఎపి రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయనబాబు డిమాండ్ చేశారు. మండలంలోని రైవాడ రిజర్వేయర్‌ను గురువారం వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కామదేనువు లాంటి ప్రాజెక్టును పాలకులు పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి, తరువాత విశాఖ ప్రజలు తాగునీటి అవసరాలకు, వేలాది ఎకారాలు రైతులకు సాగునీటిని అందిస్తున్న రైవాడ ప్రాజెక్టు పూర్తిగా నిర్లక్ష్యనికి గురైందని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క రూపాయి కూడా ఈ ప్రాజెక్టులకు ఖర్చు చేయలేదన్నారు. గతంలో రైవాడ ఆయకట్టు రైతులకు రెండు పంటలకు నీరు ఇస్తే, ఇప్పుడు ఒక్క పంటకే నీరు ఇస్తున్నారని, భవిష్యత్తులో అదికూడా గ్యారెంటీ లేదని ఎద్దేవా చేశారు. భూములు ఇల్లులు త్యాగాలు చేసిన రైవాడ గ్రామానికి ఎత్తిపోతల పథకం ద్వారా సాగు నీరు ఇస్తామని హామీ నేటికీ నెరవేరలేదన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో కరువు పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయని, వెంటనే రైతంగాన్ని ఆదుకోవాలని, రైవాడ ప్రాజెక్టుకు పూర్వవైభవం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.

రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆందోళన

ప్రజాశక్తి-పరవాడ

పరవాడ జెఎన్ ఫార్మా డెవలపర్ రాంకీ యాజమాన్యం విడుదల చేస్తున్న కాలుష్యాన్ని అరికట్టాలని, రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలంలోని తానాం సచివాలయం దగ్గర సిఐటియు ఆధ్వర్యాన గురువారం ఆందోళన చేపట్టారు. రసాయనిక వ్యర్థాలను విడిచిపెట్టిన కొండ గెడ్డ వద్ద ఈ ఆందోళన నిర్వహించారు. అనంతరం సచివాలయం సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ తానాం గ్రామంలో మంచినీటి ట్యాంక్ పక్కనుండి వెళుతున్న కొండగెడ్డలో ఫార్మా పరిశ్రమల వ్యర్థ రసాయలను రాంకీ యాజమాన్యం విడిచిపెడుతుందని, దీని వల్ల పెద్ద ఎత్తున దుర్గంధం వెదజల్లుతుందని తెలిపారు. మరోవైపు భూగర్భ జలాలు కాలుష్యం కావడంతో తానాం గ్రామ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సక్రమైన పద్ధతుల్లో వ్యర్థాలను ట్రీట్మెంట్ ప్లాంట్‌కి తరలించవలసింది పోయి, ఈ విధంగా విడిచి పెట్టడం వల్ల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని తెలిపారు. వీటి నీటి నమూనాలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు తీసుకొని వెళ్ళారన్నారు. రసాయనికి వ్యర్థాలు రాకుండా చర్యలు తీసుకోకపోతే రాంకీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని గనిశెట్టి హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో కె.బాబు, జి శ్రీను, కే రమేష్. డి ప్రసాద్, ఎల్ సన్యాసిరావు, కే నాగేంద్ర, ఆర్ శ్రీను, పైలా రాము నాయుడు, పైల అప్పారావు, ఎస్ మధు, సూర్య పాల్గొన్నారు

నినాదాలు చేస్తున్న తానాం గ్రామస్తులు, సిఐటియు నేత గనిశెట్టి

82వ వార్డు అభివృద్ధికి నిధులు

ప్రజాశక్తి- అనకాపల్లి : జీవీఎంసీ 82వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీతజానకి రామరాజు విజ్ఞప్తి మేరకు మంత్రి గుడివాడ అమర్నాథ్ సిఫార్సుతో 82వ వార్డు పరిధిలోని వసతిగృహాలు, ఉద్యాన వనాల అభివృద్ధికి ఎంపీ లాడ్స్ నుంచి 45 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి తెలిపారు. తన నివాసంలో గురువారం జరిగిన సమావేశంలో వైసిపి నాయకులు మందపాటి జానకి రామరాజు, డాక్టర్ కాండ్రేగుల విష్ణుమూర్తి తదితరులతో కలిసి ఆమె మాట్లాడారు. గాంధీనగరం బీసీ విద్యార్థుల వసతి గృహానికి 15 లక్షల రూపాయలు, ఎస్సీ విద్యార్థుల వసతి గృహానికి 20లక్షల రూపాయలు విడుదల చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత ఎంపీ సత్యవతికి కృతజ్ఞతలు తెలియజేశారు.

నేడు పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-అనకాపల్లి : ఏపీఈపీడీసీఎల్ తుమ్మపాల సెక్షన్ పరిధిలో ఉన్న పలు గ్రామాల్లో ఈనెల 15న సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కొత్త పిటిఆర్ బిగించడం కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా మామిడిపాలెం, అల్లికానుడి పాలెం, దిబ్బపాలెం, పాపయ్య సంతపాలెం, మాకవరం, బవులువాడ, మార్టూరు, వెంకుపాలెం, సీతానగరం, తగరంపూడి, జగన్నాథపురం, మెట్టపాలెం, అచ్చయ్యపేట, సుందరయ్య పేట, మొండిపాలెం, గుర్రన్న పాలెం, పాపయ్యపాలెం, చోడవరం మండలం దుడ్డుపాలెం గ్రామాలకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

టిడిపితో జనసేన పొత్తు అనైతికం

ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

ప్రజాశక్తి- చోడవరం

జనసేన పార్టీ టిడిపితో పొత్తు కట్టడం అనైతికమని ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ చిరంజీవి కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు చంద్రబాబు ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురి చేసిందని, అప్పుడు ప్రశ్నించలేని పవన్ కళ్యాణ్ సిగ్గు లేకుండా చంద్రబాబుతో పొత్తు కట్టడం ఏమిటని ప్రశ్నించారు. పారదర్శకమైన పాలనందిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎంతమంది పొత్తులు కట్టిన ఏమీ చేయలేరని స్పష్టం చేశారు. రాజకీయ అవగాహన లేని పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిని విమర్శించడం సరికాదన్నారు. అవినీతిలో ఇరుక్కున్న చంద్రబాబును టిడిపిని అధికారంలోకి తీసుకురావడం సాధ్యం కాదన్నారు.

కారుణ్య నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి-అనకాపల్లి : అనారోగ్య కారణాలతో మరణించిన పోలీసుల పిల్లలకు కారుణ్య నియామకాల్లో భాగంగా గురువారం ఇద్దరికీ టైపిస్టులుగా ఉద్యోగ నియామక పత్రాలను ఎస్పి మురళీకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎస్సై పి.జగత్‌రాయ్ సీలేరు పోలీస్ స్టేషన్‌లో పని చేస్తూ, ఈ ఏడాది ఫిబ్రవరి 11న అనారోగ్యంతో మరణించారు. కారుణ్య నియామకంలో భాగంగా ఆయన కుమారుడు పి.పరశురాముకు అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు కార్యాలయంలో టైపిస్ట్ గా నియామకపు ఉత్తర్వులను అందజేసినట్లు చెప్పారు. మంప పోలీస్ స్టేషన్లో ఏఎస్సై ఎల్.నూకరాజు పనిచేస్తూ 2022 మార్చి 23న అనారోగ్యంతో మరణించారు. కారుణ్య నియామకంలో భాగంగా ఆయన కుమారుడు ఎల్.సతీష్‌కు అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయం లో టైపిస్ట్‌గా నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, పరిపాలన అధికారి బి.శారద, సూపరింటెండెంట్ కెవిఎల్ఎన్ ఎస్ విజయ కుమార్, సీనియర్ అసిస్టెంట్ బాలు మహేంద్ర పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష సర్వేలో వాలంటీర్లే కీలకం

ప్రజాశక్తి - యలమంచిలి : శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే 'జగనన్న ఆరోగ్య సురక్ష పథకం' విజయవంతకావడానికి వార్డు వాలంటీర్లే కీలకమని మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అభిప్రాయపడ్డారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గురువారం జరిగిన వార్డు వాలంటీర్లు, సచివాలయ అడ్మిన్‌ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ శుక్రవారం నుంచీ ఎఎన్ఎం, ఆశా కార్యకర్త మొదలైన వారికి తన పరిధిలోని కుటుంబాలను పరిచయం చేస్తూ వారి ఆరోగ్య వివరాలను నమోదు చేయాలన్నారు. నెలాఖరు నాటికి గుర్తించిన అనారోగ్య సమస్యల నివారణకు 30న పెదపల్లి అర్బన్ పిహెచ్‌సి, అక్టోబరు 7న తులసీనగర్ గర్ల్స్ హైస్కూల్లో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కమిషనర్ కెఎ.కొండలరావు మండల స్థాయి వలంటీర్స్ అధికారి ప్రశాంత్, మేనేజరు ప్రభాకరరావు పాల్గొన్నారు.

అప్పారావు కుటుంబానికి వైవి.సుబ్బారెడ్డి పరామర్శ

ప్రజాశక్తి- సబ్బవరం : ఈ నెల10న అనారోగ్యంతో మృతి చెందిన జెడ్‌పి వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు కుటుంబాన్ని వైసీపీ ఉత్తరాంధ్ర కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి గురువారం పరామర్శించారు. మండలంలోనిలోని ఎల్లుప్పి మగ్రిపాలెం గ్రామంలో తుంపాల స్వగృహానికి సుబ్బారెడ్డి వెళ్లి అప్పారావు సతీమణి పార్వతి, కుమారులు ప్రసాద్, సాయిలను పరామర్శించి ఓదార్చారు. తుంపాల చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించారు. తుంపాల కుటుంబానికి పార్టీ అండదండలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, ఎంపీపీ బోకం సూర్యకుమారి రామునాయుడు, కోటాన రాము, వైస్ ఎంపీపీ శరగడం ఝాన్సీలక్ష్మిరాణి రాము, ఉపసర్పంచ్ ఉగ్గిన గంగునాయుడు, ఎంపీటీసీ రాపేటి అరుణ రాము, పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అప్పారావు కుటుంబాన్ని పరామర్శిస్తున్న వైవి.సుబ్బారెడ్డి

వినతిపత్రం ఇస్తున్న గిరిజన సంఘం నాయకులు, స్థానికులు

కోతుల దాడుల నుంచి కాపాడాలని వినతి

ప్రజాశక్తి-చోడవరం : వి.మాడుగులలో కోతుల దాడుల నుండి ప్రజలను కాపాడాలని కోరుతూ ఆ మండల తహశీల్దార్ పివి.రత్నంకు ఎపి ఆదివాసీ గిరిజన సంఘం నాన్ షెడ్యూల్ ఏరియా కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరట నరసింహమూర్తి ఆధ్వర్యంలో వి.మాడుగుల మోదమాంబ కాలనీ వాసులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ వి.మాడుగుల మోదమాంబ కాలనీలో కోతులు పిల్లలు, పెద్దలపై దాడి చేయడమే కాకుండా ఇంట్లోకి దూరిపోయి గడప వద్ద బెంచిపై కూర్చున్న కొప్పాక ఎరకన్న అనే వృద్ధునిపై దాడి చేసి గాయ పర్చినట్లు చెప్పారు. తక్షణమే స్పందించి కోతులు దాడుల నుండి ప్రజలను రక్షించాలని కోరారు. కార్యక్రమంలో పేలురి నారాయణరావు, పోతురాజు, రమణమ్మ పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-కశింకోట : మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై గురువారం రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ, మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ రమణి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారుల్లో ప్రయాణించేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం ఎస్.శ్రీనివాసరావు, సీసీలు, సత్యనారాయణ, శ్రీను, రామకృష్ణ, అనురాధ, విఓఎలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

పాఠశాల సందర్శన

ప్రజాశక్తి వడ్డాది : బుచ్చయ్యపేట మండలం బంగారు మెట్ట ఎంపీపీ స్కూల్‌ను గురువారం ఎంఈఓ కాశీవిశ్వేశ్వరరావు సందర్శించారు. స్కూల్ రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం రుచి చూశారు. మెయిన్ గేటు వద్ద ఉన్న బురద వలన పిల్లలు లోపలికి రావడానికి ఇబ్బంది పడతారని తెలిపారు. అనంతరం పక్కనే ఉన్న లోపూడి 2 అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రాజు అంగన్వాడి కార్యకర్త కడియం జ్యోతి ఇతర సిబ్బంది పాల్గొన్నారు

అర్బన్ పిహెచ్‌సికి కుర్చీల వితరణ

ప్రజాశక్తి - పరవాడ : రాంకీ ఫార్మాసిటీలోని లుపిన్ ఫార్మా లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా లంకెలపాలెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (అర్బన్) యుపిహెచ్‌సికి 3 సెట్ల ఎమ్ఎస్ కుర్చీలు, 8 సైడ్‌హెడ్, లుపిన్ లిమిటెడ్ రాజేష్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లుపిన్ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా లుపిన్ ఫౌండేషన్ ద్వారా రోగుల ప్రయోజనం కోసం కుర్చీలు అందజేసామని తెలిపారు. కార్యక్రమంలో యుపిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ దివ్య లత, డిజిఎమ్ హెచ్ఆర్ఎన్ శ్రీనివాసరావు, సిఎస్ఆర్ మేనేజర్, డి.వెంకట నారాయణ, అడ్మిన్ ఇన్‌ఛార్జి జె అనిల్ కుమార్ పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

ప్రజాశక్తి-దేవరాపల్లి : భారత నిర్మాణ సేవా ట్రస్ట్ సమకూర్చిన మట్టి వినాయక విగ్రహాలను తారువలోని డిప్యూటీ సీఎం కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు గురువారం పంపిణీ చేశారు. అనంతరం మంత్రి ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ద్వారా పుడమి భద్రంగా ఉంటుందని, అందుకు అందరు కృషి చేస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గౌరీపట్నపు మహేష్ కుమార్, పేలూరి కృపారావు, కొప్పాక రాంకీ, పెద్దపాటి నాగరాజు పాల్గొన్నారు.

మునగపాక రూరల్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజలకు వాడాలని వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. స్థానిక వైఎస్ఆర్‌సిపి కార్యాలయం ఆవరణలో గురువారం మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జడ్పిటిసి పెంటకోట సోము సత్యనారాయణ, వైసిపి నాయకులు ఆడారి గణపతి అచ్చినాయుడు, సర్పంచులు దిమ్మల అప్పారావు, బీశెట్టి గంగ అప్పలనాయుడు, బొడ్డేడ శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కోనపల్లి రామ్మోహన్ రావు, జర్నలిస్ట్ ఫోరం నాయకులు వెలగా జగదీష్, మళ్ల కుమార్, కర్రి భాస్కర్ రావు, పెంటకోట సత్యనారాయణ, కోరబిల్లి బుజ్జి, పీలా శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు

యలమంచిలిలో కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి - యలమంచిలి

స్థానిక కొత్తపేట జిల్లా పరిషత్ హైస్కూలు ఆవరణలో స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను జడ్పీటిసి శానాపతి సంధ్యారాణి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువుతో పాటు క్రీడలు చాలా అవసరమని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు శానాపతి రాము, దూది నరసింహమూర్తి, పిఎంసి ఛైర్మన్ చంద్రశేఖర, ప్రధానోపాధ్యాయులు వైవి.రమణ, బివిఎస్.సాయిబాబా, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట్రావు, సూర్యప్రకాశ్, షబ్బీర్, శారద, సూర్యప్రభ, వరహాలమ్మ, ఇందిర, అప్పలరాజు, మూర్తి పాల్గొన్నారు.

అచ్యుతాపురం : చదువుతోపాటు క్రీడలలో రాణించాలని వైసిపి సీనియర్ నాయకుడు కోన లచ్చన్న నాయుడు విద్యార్థులకు పిలుపునిచ్చారు. కైట్స్ విద్యా విహార్ స్కూలులో గురువారం మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఖోఖో పోటీలను వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ద్వారపురెడ్డి బాబ్జి, వాలీబాల్, కబడ్డీ పోటీలను కె విమల నాయుడు ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు నర్మల కుమార్, ఎండిఓ విజయలక్ష్మి, గ్రామ మాజీ సర్పంచ్ రెడ్డి అప్పలనాయుడు కైట్స్ విద్యా విహార్ స్కూల్ కరస్పాండెంట్ రెడ్డి గణేష్, కైట్స్ జూనియర్, డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, విష్ణు డెంటల్ హాస్పిటల్ డాక్టర్ ఎ.సుధీర్, వ్యాయామ ఉపాధ్యాయులు ధర్మిరెడ్డి రాజు, శ్యామ్, త్రినాధ్, మనోహర్ పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: మండలస్థాయి అండర్ 14 విభాగం బాలుర క్రీడా పోటీలు ఉత్సంగ భరితంగా సాగాయి. గురువారం కొరుప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన బాలురు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, త్రోబాల్, బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, యోగా, అథ్లెటిక్స్ విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొని విన్నర్స్, రన్నర్స్ గా నిలిచిన జట్లను డిసెంబర్ లో జరిగే గ్రిక్ పోటీలకు పంపుతారని ఆటల పోటీల మండల కోఆర్డినేటర్ కె శ్రీనువాసరావు తెలిపారు. అన్ని పాఠశాలల నుండి బెస్ట్ ప్లేయర్స్ ను ఎంపిక చేసి జిల్లాస్థాయి పోటీలకు పంపుతామన్నారు. మౌళిక వసతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యన్నారాయణ పర్యవేక్షించారు.

తగరపువలస : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన చిట్టివలస జెడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో 6 నుంచి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం ప్రారంభమైన క్రీడా పోటీలు గురువారమూ జరిగాయి.

14 ఏళ్ల విభాగంలో కబడ్డీ పోటీల్లో విన్నర్స్‌గా

అచ్యుతాపురంలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

చిట్టివలస, రన్నర్స్‌గా మజ్జిపేట జెడ్‌పి హైస్కూల్, వాలీబాల్‌లో విన్నర్స్‌గా కేథరిన్ పబ్లిక్ స్కూల్, రన్నర్స్‌గా చిట్టి వలస జెడ్పీ బాలుర హైస్కూల్, త్రోబాల్ పోటీల్లో విన్నర్స్‌గా తాళ్లవలస జెడ్పీ హైస్కూల్, రన్నర్స్‌గా తాటితూరు జెడ్పీ హైస్కూల్, ఖోఖోలో విన్నర్స్‌గా ఎన్ఎస్‌సిబిఎ స్కూల్, రన్నర్స్‌గా చిట్టి వలస జెడ్పీ బాలుర హైస్కూల్ నిలిచాయి.

17 ఏళ్ల విభాగంలో కబడ్డీలో విన్నర్స్‌గా చిట్టివలస జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, రన్నర్స్‌గా తాటితూరు జెడ్పీ హైస్కూల్, వాలీబాల్ పోటీల్లో విన్నర్స్‌గా భీమిలి ఎన్ఎస్‌సిబిఎ స్కూల్, రన్నర్స్‌గా భీమిలి గర్ల్స్ హైస్కూల్, త్రోబాల్ పోటీల్లో విన్నర్స్‌గా భీమిలి కెడార్ స్కూల్, రన్నర్స్‌గా మజ్జిపేట జెడ్పీ హైస్కూల్, ఖోఖోలో విన్నర్స్‌గా భీమిలి ఎన్ఎస్‌సిబిఎ స్కూల్, రన్నర్స్‌గా చిట్టి వలస జెడ్పీ బాలుర హైస్కూల్ నిలిచాయి. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కె.సతీష్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల ఇన్‌ఛార్జి సి.హెచ్.వెంకటరెడ్డి, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆనందపురం : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన రెండవరోజు పోటీల్లో 240 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. అండర్ 14 విభాగం కబడ్డీ పోటీల్లో సొంద్యాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్టు విన్నర్‌గాను గొట్టిపల్లి జట్టు రన్నర్‌గా నిలిచాయి. ఖోఖో పోటీలలో సిర్లపాలెం జట్టు విన్నర్‌గా, సొంద్యాం జట్టు రన్నర్‌గా నిలిచాయి. త్రోబాల్ పోటీల్లో వెల్లంకి జట్టు విన్నర్‌గా, రామవరం జట్టు రన్నర్‌గా నిలిచాయి.

అండర్ 17 విభాగంలో కబడ్డీ పోటీల్లో గొట్టిపల్లి జట్టు విన్నర్‌గా, ఆనందపురం జట్టు రన్నర్‌గా, ఖోఖో పోటీల్లో సిర్లపాలెం జట్టు విన్నర్‌గా, సొంద్యాం జట్టు రన్నర్‌గా, త్రోబాల్ పోటీల్లో బోయపాలెం జట్టు విన్నర్‌గా, గిడిజాల జట్టు రన్నర్‌గా నిలిచాయి. వీటితోపాటు బాల్ బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్ పోటీలు నిర్వహించారు.

రక్షణ గోడ కూల్చివేసిన వారిపై చర్యలు

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం ఎల్బిపి అగ్రహారం వాటర్ ట్యాంక్ ఎదురుగా బీఎన్ రోడ్డుకి ఆనుకొని ఉన్న రక్షణ గోడను కూల్చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని ఈఓపిఆర్‌డి ఓ విజయలక్ష్మి తెలిపారు. ఆదివారం రాత్రి ధ్వంసం చేసి గోడను గురువారం పరిశీలించారు. గెడ్డ ఉధృతి వలన జరిగే నష్టాలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ కార్యదర్శి రాతపూర్వకంగా దరఖాస్తు చేసుకోమని కోరారు. ఆమె వెంట సచివాలయ కార్యదర్శి సతీష్, ఎంపిటిసి ఎల్లపు జగ్గారావు, మాజీ సర్పంచ్ తమరన దాసు, దొండా శ్రీను ఉన్నారు.

మత్స్య సంపదపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-అచ్యుతాపురం : భారతీయ మత్స్య పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో గురువారం పూడిమడక తీరంలో మత్స్యకారులు, అధికారులు ర్యాలీ చేశారు. మత్స్య సంపదపై మత్స్యకారులు తీసుకోవలసిన ముందు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఫిసిరీస్ సైంటిస్ట్ జీవీఏ ప్రసాద్, జిల్లా మత్స్యశాఖ అధికారి పి ప్రసాద్, మెకానికల్ మెరైన్ ఇంజనీర్ డి బామిరెడ్డి, గ్రామ సర్పంచ్ చేపల సుహాసిని వెంకటరమణ, కోస్టల్ రెగ్యులేటరీ జోన్ సలహా బోర్డు మెంబర్ చేపల వెంకటరమణ, జిల్లా మత్స్యకార సహకార సంఘాల అధ్యక్షుడు ఎం గురునాధరావు, అనకాపల్లి జిల్లా మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్‌కె జాస్మిన్, మత్స్య శాఖ అభివృద్ధి అధికారి వెంకట రవి తేజ, ఉపసర్పంచ్ గంగిరి రవి, చొడిపల్లి పెంటయ్య, ర్యాలీలో పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం విజయరామరాజుపేట జెడ్పి హైస్కూల్, గాయత్రి కళాశాల విద్యార్థులు, డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహాలను అరికట్టాలని పురవీధుల్లో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా భార్గవి మాట్లాడుతూ ఆగస్టు 27వ తేదీ నుండి సెప్టెంబర్ 14వ తేదీ వరకు గ్రామంలో బాల్య వివాహాలపై ప్రత్యేక డ్రైవ్ పెట్టి గ్రామంలో అవగాహన కల్పించామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి వై.ఈశ్వరరావు సర్పంచ్ ఎల్లపు విజయ్ కుమార్, మహిళా పోలీస్ వెంకట్ లక్ష్మి, డ్వాక్రా సంఘాలు, కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆదరణ ఆశ్రమం నిర్మించాలని వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి ప్రధాన కేంద్రంగా అభాగ్యుల కోసం ప్రభుత్వ ఆదరణ ఆశ్రమం నిర్మించాలని సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పార్లమెంట్ సభ్యులు బి వి.సత్యవతికి వినతి పత్రం అందజేశారు. ముందుగా ప్లకార్డులతో డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బల్ల నాగభూషణం, ఉపాధ్యక్షులు వినకోట నీలేశ్ గుప్తా, కార్యవర్గ సభ్యులు రొబ్బి మల్లేశ్వరరావు, పట్నాల కృష్ణ మోహన్, పొట్టి శ్రీరాములు సంస్థ అధ్యక్షులు పిరాట్ల నరసింహమూర్తి పాల్గొన్నారు.

నూకాంబిక ఆలయ అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి -అనకాపల్లి : స్థానిక నూకాంబిక అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి విశాఖకు చెందిన హనుమంతుల లక్ష్మీనారాయణ రమణమ్మ దంపతులు రూ.1,16,100 విరాళాన్ని గురువారం ఆలయ ఛైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఈవో బండారు ప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు బుద్ద నరసింగరావు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, ఆడారి ఉమాశ్రీనివాసరావు, గొల్లవిల్లి నరసింగరావు, కొండూరి రవీంద్రనాథ్, పాము అనూరాధ సన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకట్రావు, మల్లవరపు ఈశ్వరరావు, ఎక్స్ అఫీషియో మెంబర్ వై.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్‌ను కలిసిన జెడ్‌పిటిసి

ప్రజాశక్తి-వడ్డాది : ఎపి శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ మన్నేపల్లి పురుషోత్తంను బుచ్చయ్యపేట మండలం వడ్డాదిలో గురువారం జెడ్పిటిసి దొండా రాంబాబు, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ దేవరపు అర్జున వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. వడ్డాది కుమ్మరి వీధిలో సమస్యలను విన్నవించారు. కమ్యూనిటీ హాలు నిర్మాణం కొరకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎ సూర్యప్రకాష్, జామి సత్తిబాబు, కె.రాము, కె గోవింద్, ఎం బాబూరావు, ఎ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు కోటవురట్లలో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి- అనకాపల్లి : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే స్పందన (జగనన్నకు చెబుదాం) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఈ నెల 15న కోటవురట్లలో నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాటు చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరవుతారన్నారు. ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రూ.10 కోట్లతో తుమ్మపాల అభివృద్ధి

ప్రజాశక్తి-అనకాపల్లి : వైసిపి ప్రభుత్వం ఆధ్వర్యంలో తుమ్మపాల మేజర్ గ్రామపంచాయతీలో పది కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ ఇన్లాండ్ వాటర్ వేస్ ఛైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ వెల్లడించారు. నూతనంగా మంజూరైన పింఛన్ల అందజేత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అన్నపూర్ణ బ్యాంక్ ఛైర్మన్, డిసిఎంఎస్ మెంబర్ పిడి గాంధీ, పిహెచ్ డాక్టర్ షమీం, మండల వైస్ ఎంపీపీ విల్లూరి సూర్యకుమారి చంద్రశేఖర్, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్ చదరం చిన్నవార్డ్ మెంబర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పిఎస్.పేటలో ఎమ్మెల్యే పర్యటన

ప్రజాశక్తి-చోడవరం : చోడవరం పంచాయతీ శివారు పిఎస్ పేటలో స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ గురువారం పర్యటించారు. గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమ్యూనిటీ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేసి అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని గృహ సారథులు, వాలంటీర్లను కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్యారావు ఎంపీటీసీ పుట్రేవు శ్యాం, హార్బింగ్ రెస్ట్ ఆఫ్ ఛైర్మన్ దండుపాటి సన్యాసిరావు, చోడవరం పిఏసిఎస్ ఛైర్మన్ దన్నిన వెంకట్రావు, బాబూరావు పాల్గొన్నారు.

ధ్యానంపై అవగాహన

ప్రజాశక్తి -మునగపాక రూరల్ : మండలంలోని ఆరబు పాలెం గ్రామంలో ఎంపీయూపీ పాఠశాలలో గురువారం విద్యార్థులకు ధ్యానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ధ్యాన గురువు సుజాత మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు, ఎంపీటీసీ బొడ్డేటి శ్రీను, పాఠశాల కమిటీ ఛైర్మన్ మహేష్, హెచ్ఎం పివి గంగరాజు పాల్గొన్నారు.

కొనసాగిన టిడిపి నిరసనలు

ప్రజాశక్తి-యంత్రాంగం: చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో గురువారమూ నిరసనలు కొనసాగాయి. పలుచోట్ల దీక్షలు, సంతకాల సేకరణ కార్యక్రమాలు చేపట్టారు.

దేవరాపల్లిలో ఆందోళన చేపడుతున్న నేతలు

నక్కపల్లి: చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ ,బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన నక్కపల్లి లో గురువారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు ,అబద్ధం, జానకి శ్రీను, జిల్లా పరిషత్ కో ఆప్షన్ మాజీ సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు, పార్టీ సీనియర్ నాయకులు వినోద్ రాజు, కురుందాసు నూకరాజు, వెంకటరాజు పాల్గొన్నారు .

గొలుగొండ: చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. గొలుగొండలో గురువారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల రాజేష్, మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్, నర్సీపట్నం జెడ్పీటీసీ సుకల రమణమ్మ పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు జైలు నుండి బయటకు రావాలని మండలంలో లింగంపేట నూకాలమ్మ దేవాలయంలో గ్రామ టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మరిసా వెంకటరమణ, మాజీ సర్పంచ్ పరవాడ అప్పలనాయుడు, పార్టీ సీనియర్ నాయకులు మిడతాన సూర్యనారాయణ పాల్గొన్నారు.

అనకాపల్లి: టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టుపై అనకాపల్లి నెహ్రూ చౌక్ జంక్షన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు బొర్రా నాగరాజు, మళ్ళ సురేంద్ర, పోలరపు త్రినాథ్, పిట్ల రాజు పాల్గొన్నారు.

కశింకోట : కశింకోటలో రెండో రోజు టీడీపీ రిలే నిరాహారదీక్షల్లో మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కాయల మురళీ, గొంతిన శ్రీనివాసరావు, వేగి గోపికృష్ణ పాల్గొన్నారు.

మునగపాక రూరల్ : స్థానిక మెయిన్ రోడ్డులోని సహకార సంఘం ఆవరణలో టిడిపి నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దాడి ముసలి నాయుడు, భీమరశెట్టి శ్రీనివాసరావు, పెంటకోట విజయ్ మాట్లాడారు.

సబ్బవరం : మండలంలో జరిగిన చంద్రబాబుతో మేము సైతం రిలే నిరాహార దీక్షలు నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పీలా శ్రీనివాసరావు, రెడ్డి నారాయణరావు, మిడతాడ మహాలక్ష్మి నాయుడు పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలంలోని కాశీపురం గ్రామంలో సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి నివాసం వద్ద టిడిపి మండల అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శెరకాన సూర్యనారాయణ, పోతల రమణమ్మ, కొల్లుపోలు రామలింగ స్వామి, పాచిలి కృష్ణ, గంధం జగ్గారావు (జగన్) పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట : చంద్రబాబు జైలు నుండి విడుదల అవ్వాలని కోరుతూ టిడిపి నాయకులు గురువారం రాజాం మరిడిమాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గోకవాడ కోటేశ్వరరావు, నాయకులు డొంకన అప్పలనాయుడు, ఎలంకయల అప్పలనాయుడు, మల్లం ఎంపీటీసీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అనకాపల్లి : చంద్రబాబుపై అక్రమ కేసులకు నిరసనగా గురువారం రాత్రి టిడిపి ఆధ్వర్యంలో చిన నాలుగు రోడ్ల జంక్షన్ నుండి నెహ్రూ చౌక్ జంక్షన్ వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు, నాయకులు డాక్టర్ కెకెవి.నారాయణరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, కోట్ని రామకృష్ణ కడిమిశెట్టి నరసింహారావు కుప్పిలి జగన్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : చంద్రబాబు జైలు నుంచి వేగంగా బయటికి రావాలని కోరుతూ టిడిపి దక్షిణ నియోజకవర్గం ఇన్‌ఛార్జి గండి బాబ్జీ ఆధ్వర్యంలో పూర్ణా మార్కెట్ దుర్గమ్మ గుడి వద్ద 101 కొబ్బరి కాయలు కొట్టారు. ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవిరావు, దువ్వారపు రామారావు పాల్గొన్నారు. జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలన నశించాలని టిడిపి బిసి సెల్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం మోకాళ్లపై నిలబడి వినూత్న నిరసన తెలిపారు. సెల్ అధ్యక్షులు తమ్మిన విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అనుసూరి మధుసూదనరావు, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి రాజమండ్రి నారాయణ, గొల్లంగి ఆనందబాబు పాల్గొన్నారు. టిడిపి జిల్లా కార్యాలయం వద్ద పార్టీ దక్షిణ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ ఆధ్వర్యాన నిరసన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.విమల, కె.సత్యాంజనేయ, ఎస్‌కె.రెహమాన్, సత్యనారాయణ మద్దతు తెలిపారు.

గోపాలపట్నం : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ విశాఖ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో 'నేను సైతం బాబు కోసం' కార్యక్రమంలో భాగంగా సంతకాలు సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ, ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండానే చంద్రబాబును అరెస్ట్ చేశారని, ఈ కేసు న్యాయ స్థానంలో నిలబడే పరిస్థితి లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డి.రామారావు పాల్గొన్నారు

భీమునిపట్నం : భీమిలిలోని పార్టీ కార్యాలయంలో రెండో రోజు సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజక వర్గ ఇంఛార్జి కోరాడ రాజాబాబు, డిఎఎన్.రాజు, కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, పాసి నరసింగరావు, వై.అనిల్ ప్రసాద్, ఎస్.అప్పారావు, పతివాడ రాంబాబు, పిట్ట సురేష్, ఎం.లక్ష్మణరావు, బోయి రమాదేవి, కె.లీలావతి పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న గ్రంథాలయ అధికారి

మహోన్నతుడు.. గాడిచర్ల

ప్రజాశక్తి-నక్కపల్లి: మండలంలోని చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ అధికారి జనార్దన్ ఆధ్వర్యంలో గాడిచర్ల హరి సర్వోత్తమరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ, ఆంధ్ర తిలక్ గా పేరు పొంది ,గ్రంథాలయ ఉద్యమాన్ని ముందుకు నడిపించి ,స్వాతంత్ర్య సమరయోధులుగా పేరుగాంచిన మహోన్నత వ్యక్తి గాడిచర్ల అని అన్నారు. వయోజన విద్య వ్యాప్తికి ఎంతగానో కృషి చేశారని, తొలి తెలుగు స్వరాజ్య పత్రిక సంపాదకునిగా మంచి ఖ్యాతి గడించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అప్పలరాజు, సిబ్బంది రమణమ్మ, యూత్ సభ్యులు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

పథకాల బుక్‌లెట్‌ను ఇస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

ప్రజల ముంగిటకే పథకాలు

ప్రజాశక్తి-ఎస్.రాయవరం: ప్రజల ముంగిటకే ప్రభుత్వ పథకాలు అందించడం జగనన్న లక్ష్యమని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. గురువారం దార్లపూడి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామంలో ప్రజల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు మరింత వేగవంతమయిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమన్నారు. నూతన పెన్షన్లను లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోన లోవలక్ష్మి, జెడ్పిటిసి కాకర దేవి, మాజీ జెడ్పిటిసి నీలేంద్రరావు, శ్రీనువాసరావు పాల్గొన్నారు.

గ్రావెల్ తవ్వకాలు అరికట్టాలి

వినతిపత్రం ఇస్తున్న అమ్మోరయ్య

ప్రజాశక్తి -నక్కపల్లి: మండలంలోని పెదతీనార్ల రెవిన్యూ పరిధిలో అక్రమ గ్రావెల్ తవ్వకాలను అరికట్టాలని మత్స్యకార జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు కంబాల అమ్మోరయ్య డిమాండ్ చేసారు.గురువారం తహసీల్దార్ అంబేద్కర్‌కు గ్రావెల్ తవ్వకాలు అరికట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. పెద తీనార్ల రెవిన్యూ పరిధిలో కొండ చెరువు గర్భం, గట్లు, పోరంబోకు ప్రాంతాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్లతో అక్రమంగా గ్రావెల్, రాయి తరలించుపోతున్నారని తెలిపారు. సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తీసుకోవాలని తహసీల్దార్ ను కోరారు.

కోళ్లను ఇస్తున్న అధికారులు

పెరటి కోళ్లు పంపిణీ

ప్రజాశక్తి-కోటవురట్ల: పెరటి కోళ్ల పెంపకం లాభదాయకమని ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, వెలుగు ఏపీఎమ్ రమణకుమారి అన్నారు. గురువారం మండలంలో పలు గ్రామాల డ్వాక్రా మహిళలకు పెరటి కోళ్ల పంపిణీ చేశారు. ఎస్‌హెచ్‌జి గ్రూపులకు డిఆర్‌డిఏ ద్వారా నాలుగు వేల రూపాయల విలువ గల పెరటి కోళ్లను, దానాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

మండపాలకు అనుమతులు తప్పనిసరి

ఎస్ఐ నారాయణరావు

ప్రజాశక్తి-గొలుగొండ: వినాయక చవితి పందిళ్లు, మండపాలు ఏర్పాటుకు పోలీసుల అనుమతులు పొందాలని గొలుగొండ ఎస్సై నారాయణరావు సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ, పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు పోలీస్ స్టేషన్‌లో తెలిపి, వారి గుర్తింపు కార్డు నకలు కాపీలు సమర్పించి అనుమతి పొందాలన్నారు. ప్రైవేట్ లేదా పంచాయతీ సంబంధించిన స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచిన వారు ముందుగా సదరు ప్రైవేటు స్థలమైతే స్థల యాజమాని, ప్రభుత్వ స్థలమైతే పంచాయతీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతిష్ఠించనున్న వినాయక విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం, నిమజ్జన ప్రదేశము, విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలన్నారు. అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖలు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మండపాలలో దీపారాధనలతో ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ జరిగి అగ్నిప్రమాదాలు సంభవించకుండా గుర్తింపు పొందిన ఎలక్ట్రీషియన్‌తో వైరింగ్ జాగ్రత్తగా చేయించుకోవాలన్నారు. నివాస సముదాయాల పరిసరాలలో పగలు 55, రాత్రి 45 డెసిబల్స్‌కు మించకుండా ఉండే విధంగా స్పీకర్లను ఉపయోగించాలని సూచించారు.

ఎస్.రాయవరం: వినాయకచవితి ఉత్సవాలకు పోలీసు శాఖ అనుమతి తీసుకోవాలని ఎస్ఐ పి ప్రసాదరావు తెలిపారు. పందిళ్ళ వద్ద అసభ్య నృత్యాలు ప్రదర్శిస్తే చర్యలు తప్పవన్నారు. ఇతర కులాలను, మతాలను కించపరిచే విధంగా ఏ విధమైన చర్యలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవన్నారు.

నూతన పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-గొలుగొండ: అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని సిహెచ్.నాగాపురం సర్పంచ్ యలమంచిలి రఘురామచంద్రరావు అన్నారు. గురువారం నూతన పింఛన్లు అందజేశారు.

యలమంచిలి: మండలంలోని ఏటికొప్పాక గ్రామంలో గురువారం కొత్తగా మంజూరైన పింఛన్లను జెడ్పిటిసి సంధ్యారాణి రాము పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, ఉప సర్పంచ్ కర్రి సింహాచలం, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కరణం రవి, సెక్రటరీ సత్యనారాయణ, వెల్ఫేర్ కార్యదర్శి అప్పలరాజు, స్కూలు చైర్మన్ మొల్లేటి ప్రసాద్, స్కూలు మాజీ చైర్మన్ నగిరెడ్డి సత్యనారాయణ, బండ సతీష్, నాగేంద్ర, సత్తిబాబు పాల్గొన్నారు.

అనకాపల్లి : మండలంలోని మామిడిపాలెం, కూండ్రం గ్రామాల్లో నూతనంగా మంజూరైన పింఛన్లను ఎంపిపి గొర్లె సూరిబాబు గురువారం లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బంధం అప్పలనాయుడు, మండల కో ఆప్షన్ సభ్యులు బొండా అప్పలరాజు, కార్యదర్శి లక్ష్మీదేవి, వైసిపి నాయకులు సేనాపతి హరికృష్ణ, సేనాపతి పెంటరావు, యలమంచిలి చిన రమణ, నక్కర ప్రభాకర్, యాదగిరి తాతయ్య నాయుడు, గొర్లి మాధవరావు, సర్పంచ్ నందారపు లక్ష్మి సూరిబాబు పాల్గొన్నారు.

పరవాడ : మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన పింఛన్ల అర్హత పత్రాలను గురువారం ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు 34 మంది లబ్దిదారులకు అందచేశారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, ఉప సర్పంచ్ బండారు రామారావు, పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావు పాల్గొన్నారు. మండలంలోని తాణాం గ్రామంలో పింఛన్ల పత్రాలను జెడ్పిటిసి పిఎస్ రాజు అందజేశారు. కార్యక్రమంలో పైలా హరీష్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పద్మనాభం : మండలంలోని మద్ది గ్రామంలో కొత్తగా మంజూరైన పింఛన్లను గురువారం ఎంపిపి కె రాంబాబు లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని 22 పంచాయతీల్లో 215 పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో గ్రామ కార్యదర్శి అరసాడ ఘుపతి, నాయకులు బి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ : జివిఎంసి 7వ వార్డు పరిధిలో మంజూరైన నూతన పింఛన్లను లబ్దిదారులకు వార్డు వైసిపి అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిళ్లా సూరిబాబు, పోతిన పైడిరాజు, జగుపిల్లి నరేష్, రామారావు, వెంకటరమణ పాల్గొన్నారు.

సీతమ్మధార : 25 వార్డు పరిధి మధురానగర్ సచివాలయంలో 74 కొత్త పింఛన్లను లబ్దిదారులకు వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవిందా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి దుర్గాప్రసాద్ సెక్రటరీలు పాల్గొన్నారు.

ఏర్పాట్లును పరిశీలిస్తున్న ఆర్‌డిఒ జయరాం

'జగనన్నకు చెబుదాం'కు ఏర్పాట్లు

ప్రజాశక్తి-కోటవురట్ల: జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదుదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట జయరాం సూచించారు. గురువారం ఆయన మండల పరిషత్ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అర్జీలు ఇచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు కంప్యూటరీకరించాలని సూచించారు. జిల్లాస్థాయి అధికారులు హాజరు కానున్నందున మండల స్థాయి అధికారులు రావాలని, సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం అయన తహసిల్దార్ కార్యాలయం వద్ద సిబ్బందితో సమావేశమై అధికారుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ ధ్రువపత్రాలు జాప్యం పట్ల పలువురు రెవెన్యూ అధికారులను మందలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, ఉప తహసిల్దార్ సోమశేఖర్, ఏవో చంద్రశేఖర్,ఈఓ పి ఆర్‌డి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

కీటక జనిత వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి-ఎస్.రాయవరం: మండలం కేంద్రం లో సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి రాయవరం 1 సచివాలయం పరిధిలో సీజనల్ వ్యాధులపై గురువారం అవగాహన కల్పించామని వైద్యులు ఎస్ ఎస్ వి శక్తి ప్రియ తెలిపారు. ప్రతి ఇంటి వద్ద నీరు నిల్వ ఉంచకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వై.అనూష. స్థానిక సచివాలయం హెల్త్ సెక్రటరీ పి.శ్రీరాములు పాల్గొన్నారు.

హాజరైన అధికారులు

'ఉపాధి'పై సోషల్ ఆడిట్

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రజా వేదిక 16వ సోషల్ ఆడిట్ మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి శేఖర్ అధ్యక్షతన జరిగింది. నర్సీపట్నం మండలంలో 12 పంచాయితీలలో 617 వర్కులు చేయగా ఎన్.ఆర్. జి. ఎస్ ద్వారా 594 పనులు పంచాయతీరాజ్ ద్వారా 19 ఆర్‌డబ్ల్యుఎస్ రెండు, ఎస్ఎస్ఏ రెండు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టారని అడిషనల్ డీ.రోజా రాణి తెలిపారు. పంచాయతీలలో జరిగిన పనులు నిమిత్తమై సంబంధించిన ఆడిట్ నివేదికలను పంచాయతీల వారీగా ప్రజా వేదికలో డిఆర్పిలు. సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇన్నం రత్నం రమణ, ఎంపీడీవో జయమాధవి డిస్ట్రిక్ట్ విజిలెన్స్ ఆఫీసర్ నిర్మలాదేవి, ఎస్ఆర్పి సత్యనారాయణ ఏపీవో నానిబాబు డిఆర్పీలు, ఎస్ఎంలు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: స్థానిక అల్లూరి సీతారామరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పని చేసేందుకు కామర్స్, ఎకనామిక్స్, లైబ్రేరియన్ సబ్జెక్టులలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రాజు తెలిపారు. ఎకనామిక్స్ 1 పోస్టు, కామర్స్ మూడు , లైబ్రేరియన్ ఒక పోస్టు ఖాళీగా ఉందని, సంబంధిత పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులలో 55 శాతం ఉత్తీర్ణత శాతం కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులు తమ బయోడేటాలను ఈ నెల 19వ తేదీ లోపు కళాశాల కార్యాలయంలో అందించాలన్నారు. 20న ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఏపి పీజి సెట్-2023 నోటిఫికేషన్ (ఏపిఎస్ హెచ్ఐ) వారు విడుదల చేశారని నర్సీపట్నం కళాశాలలో ఎంకాం 40 సీట్లు, ఎంఎస్సీ(ఆర్గానిక్ కెమిస్ట్రీ) 20 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. కళాశాలలో తరగతి గదులు, లేబొరేటరీలు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని, పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ సదుపాయం ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జగన్‌ను విమర్శించడం తగదు : వీసం

ప్రజాశక్తి -నక్కపల్లి : అన్ని అభియోగాలను నిజాయితీగా న్యాయపోరాటం ద్వారా ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శించే అర్హత టిడిపి నాయకులకు లేదని ఏపీ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ వేషం రామకృష్ణ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద గురువారం పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్ పేరుతో నిరుద్యోగులను మోసం చేసి సుమారు 375 కోట్లు స్వాహా చేసి అడ్డంగా దొరికిపోయిన జైలుకెళ్ళిన చంద్రబాబుకు మద్దతుగా టిడిపి నాయకులు దీక్షలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. చట్టం తన పని తాను చేస్తుందని, అధికారులు అన్యాయంగా ఎవరిపైన కేసులు నమోదు చేయరన్నారు. ఈ కేసులో లోకేష్, అచ్చం నాయుడుతో పాటు భాగస్వామ్యం ఉన్న అందరి నేతలపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చంద్రబాబు నేరం చేయకపోతే రోజుకు కోటి రూపాయల ఫీజు చెల్లించి ఢిల్లీ నుంచి లాయర్‌ను ఎందుకు విజయవాడ తీసుకు వచ్చారని నిలదీశారు. రాష్ట్రంలో చంద్రబాబు కేసులు వాదించే సత్తా ఉన్న లాయర్లు లేరా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, రేబాక సర్పంచ్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు గంటా తిరుపతిరావు, వార్డు సభ్యులు అల్లాడి కొండ, బంగారు రాజు, నానాజీ ,తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వీసం

ఆలయ నిర్మాణానికి విరాళాలు

ప్రజాశక్తి-ఎస్.రాయవరం: మండలంలో కొరు ప్రోలు గ్రామంలో నిర్మాణంలో ఉన్న సిరి వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి గ్రామస్థులు విరివిగా విరాళాలు అందిస్తున్నట్టు ఆలయ వ్యవస్థాపకుడు దమ్ము వెంకటరమణ తెలిపారు. గురువారం ఉదయం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ, సుమారు ఆరు లక్షల విలువతో ఆలయంలో విగ్రహాలను గ్రామ ఉపసర్పంచ్ కొరపాటి గోపాలం దంపతులు సమకూరుస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆలయంలో ధ్వజస్థంభం నిర్మాణంనకు సుమారు మూడు లక్షలతో దమ్ము సూర్యారావు(నవతా సూరిబాబు) నిర్మిస్తున్నట్లు తెలిపారు.

ఆరోగ్య సురక్ష పై అవగాహన

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పై నర్సీపట్నం పురపాలక సంఘం సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. కమిషనర్ కనకారావు గృహసారథులు, హెల్త్ సెక్రటరీలతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై సూచనలు చేశారు. 15 రోజులు ముందుగానే ప్రతి ఇంటికి వెళ్లి కార్యక్రమ వివరాలు తెలియజేయాలని ఎవరికైనా అనారోగ్యంగా ఉంటే ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా వైద్య సేవలు అందేలా చూడాలని సూచించారు. ఏడు రకాల పరీక్షలు నిర్వహించాలని వాటి ద్వారా వైద్యపరమైన సహాయం పొందే వారికి బాధ్యతగా ఆసుపత్రికి తీసుకుని వైద్యం అందేలా చూడాలని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలని కమిషనర్ కనకారావు తెలిపారు. ఎంఎల్ఓ సుర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాకరంగా చేపట్టిన జగనన్న సురక్ష ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ వైయస్సార్ ఆరోగ్యశ్రీ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని నిబంధనల ప్రకారం వైద్య సేవలు పొందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కర్రీ వినీల చైతన్య, తమరాన శ్రీను వాలంటీర్లు, హెల్త్ సెక్రటరీలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

హత్య కేసు విచారణ

ప్రజాశక్తి -నక్కపల్లి: మండలంలోని ఉపమాక గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు పాసిలి సత్యనారాయణ (59) దారుణ హత్యకు గురయ్యాడు.బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తి తల వెనుక భాగంలో కొట్టడంతో సత్యనారాయణ అక్కడే కుప్పకూలిపోయాడు. ఈ సంఘటనపై పోలీసులకు బుధవారం రాత్రి ఫిర్యాదు చేయడంతో సిఐ అప్పన్న, ఎస్సై శిరీష సంఘటన స్థలానికి హుటా హుటిన చేరుకున్నారు. వెంటనే డాగ్ స్క్వాడ్ ను రప్పించి పరిశీలించారు .నర్సీపట్నం ఏ ఎస్ పి ఆదిరాజ్ సింగ్ రాణా సంఘటన ప్రాంతాన్ని సందర్శించారు. మృతదేహాన్ని స్థానిక సి హెచ్ సి కి తరలించారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.గురువారం పలువురు అనుమానితులను పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి విచారణ చేపట్టారు. గురువారం సాయంత్రం మృతదేహానికి స్థానిక సి హెచ్ సిలో పోస్టుమార్టం నిర్వహించి, కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు
విశ్వ విఖ్యాత ఇంజనీర్ భారతరత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి
జయంతి సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులకు
మా హృదయపూర్వక ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు
గృహ నిర్మాణశాఖ కార్యాలయం
మరియు సిబ్బంది కశింకోట, అనకాపల్లి జిల్లా.

Engineers' Day Greetings

Our Tribute to the Greatest Engineering Father of the Nation SRI MOKSHAGUNDAM VISVESVARAYA on 15th September Engineers Day
Wishing Port Authority Mechanical Engineers a Very Happy and Joyous Engineer's Day

Kamal Hasan B
Managing Director

XI SECURITY SYSTEMS PVT LTD
Securing the world
XI Security Systems Pvt Ltd.
(An ISO 9001-2008 Certificed Company)
M + 91 98499 56269 T + 91 891 2761679, 4800307
E info@xiss.in, Sales@xiss.in W www.xiss.in
Sales : 9246644002 Service : 9246644003
Authorised Distributors for : CPTCSS alhua Panasonic
48-3-46, Ground Floor, Srinagar, Visakhapatnam - 16

Advt. Feature

ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

ఇంజినీర్స్ డే ప్రత్యేక అనుబంధం

భారతరత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164వ జయంతి

విశాఖపట్నం శుక్రవారం 15-09-2023 8 పేజీలు

గొప్ప మేధావి.. మోక్షగుండం

◆ నేడు విశ్వేశ్వరయ్య జయంతి ◆ జిల్లాలో ఇంజినీర్స్‌డే

ప్రజాశక్తి - విశాఖపట్నం

మోక్షగుండం విశ్వేశ్వరయ్య గొప్ప మేధావి. నడిచిన బాట.. సదా అనుసరణీయం. ఆయన పేరు వింటే చాలు ఓ బహుముఖ ప్రజ్ఞాశాలి మన కళ్లముందు మెదులాడుతాడు. విశేష పాలనాదక్షుడు, ప్రతిభాశాలి, నిష్కళంక చరితుడు, నవ భారత నిర్మాత, భారతీయ ఇంజినీరింగ్ రంగానికి పితామహుడు. అందుకే ఆయన జయంతిని ఏటా ఇంజినీర్స్ డేగా నిర్వహిస్తూ ఆ మహనీయునికి యావత్తు దేశం ఘన నివాళి అర్పిస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన బాల్యం, విద్యాభ్యాసం, చూపిన ప్రతిభ, సాధించిన విజయాలు, భారతీయ ఇంజినీరింగ్ రంగానికి తెచ్చిన వన్నె గురించి ఒకసారి మననం చేసుకుందాం.

విశ్వేశ్వరయ్య పూర్వికులు ప్రస్తుత ప్రకాశం జిల్లా గిద్దలూరు సమీపంలోని మోక్షగుండం అనే గ్రామంలో ఉండేవారు. 17వ శతాబ్దంలో విశ్వేశ్వరయ్య తాతగారు కుటుంబంతో సహా నాటి మైసూరు సంస్థానంలోని కోలారు జిల్లా చిక్‌బళ్లాపూరు పట్టణంలో స్థిరపడ్డారు. ఆ కుటుంబీకులు ఆ ప్రాంత పరిపాలకుల వద్ద అనేక పదవులు నిర్వహించి ప్రసిద్ధికెక్కారు. వారిలో లక్ష్మీపతిభట్టు అనే ఆయన మంత్రిగా పని చేశారు. ఆయన సేవలకు ప్రతిఫలంగా నాలుగైదు గ్రామాలు లభించాయి. వీటిల్లో ఒకటి ముద్దుపల్లి. ఇదే తరువాత 'ముద్దేనహళ్లి' అయింది. ఈ గ్రామంలో 1861 సెప్టెంబరు 15న శ్రీనివాసశాస్త్రి, వెంకటలక్ష్మమ్మ దంపతులకు విశ్వేశ్వరయ్య జన్మించారు.

చదువు ఇలా..

విశ్వేశ్వరయ్య 15 ఏళ్లవాడుగా ఉన్న సమయంలో తండ్రి మృతి చెందారు. ఆ సమయంలో చిక్‌బళ్లాపూర్‌లో ఎనిమిదో తరగతి ఉత్తీర్ణుడైన విశ్వేశ్వరయ్య పైచదువులు సాగించడానికి ఇబ్బంది ఏర్పడింది. అతడి మేనమామ రామయ్య బెంగుళూరులో ఉండేవాడు. మేనల్లుడు ప్రతిభావంతుడు కావడంతో అతడిని తనవద్దకు రప్పించుకుని 1875లో వెస్లియన్ మిషన్ హైస్కూలులో చేర్పించాడు. మెట్రిక్యులేషన్ పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు విశ్వేశ్వరయ్య. సెంట్రల్ కాలేజిలో గణితం, ఆంగ్ల విషయాల్లో విద్యార్థిగా 1881లో ప్రథమ స్థానంలో పట్టా పుచ్చుకున్నారు. ఆ రోజుల్లో (మిగతా 4లో..)



Engineering Day Greetings

Our Tribute to the Greatest Engineering Father of the Nation ON 'ENGINEERS DAY'
WISHING EVERY EAST COAST RAILWAY WALTAIR DIVISION ALL ENGINEERS
A VERY HAPPY AND JOYOUS ENGINEER'S DAY

G.UMAPATHI
(M) 9177146146

G.MANI
(M) 9866145148

SREE MURUGAN CONSTRUCTIONS
Flat No. A2, Jaswithas Villa, HIG-134, Vinayaka Nagar, Vuda Colony, Visakhapatnam - 530 044

ENGINEER'S DAY Greetings from

TRACKS & TOWERS INFRATECH (P) LTD.
BUILDING BLOCKS OF THE NATION

M Siva Srinivasulu
Project Manager
srinivasqs@tracksntowers.com

AN ISO 9001 : 2015 CERTIFIED COMPANY

Office : Plot No. 206, Phase III, Rd No. 76, Jubilee Hills, Hyderabad - 5300033.
Ph: 040-23559551, 23559552 | Fax : 040-23559553
mail : info@tracksntowers.com
: tracksntowers@gmail.com
www.trackandtowers.com

ఇంజనీర్స్‌డే శుభాకాంక్షలు

భారతీయ ఇంజనీరింగ్ రంగానికి
ఊపిరి పోసిన మహామేధావి అంతర్జాతీయ స్థాయిలో
భారత జాతిని నిలిపిన మహనీయుడు
డా॥ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి
జయంతి సందర్భంగా భావి భారత ఇంజనీర్లకు
ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు

ఇంజనీరింగ్ విభాగం
జివియంసి, విశాఖపట్నం.

DEVSAR INDUSTRIES PRIVATE LIMITED
RAMBILAS AGRAWAL & SONS
YPG & ASSOCIATES, Chatered Accountant

HAPPY
ENGINEERS DAY
No nation is complete without its engineers.

H.O. : "Goel House" Ward No. -2, Sargiguda, Titilagarh , Dist.: Bolangir, Mob .: 9438687212, 8895788957
B.O. : 1st Floor, Off No.: 21, Shyam Plaza, Near Pandri Bus Stand, RAIPUR (C.G.) Er. Lokesh Jain - 7389137949
B.O. : 502, DEVASHREE APARTMENT, 204, SHIVAJI NAGAR, NAGPUR (M.H.) Umesh Agrawal - 9370112121

S. P. GOEL Mob. : 9437150773
S.L. GOEL Mob. : 9437140611
C.A. Y.P. GOEL Mob. : 9437381582
Adv. M.K. Goel Mob. : 9437330340
Er. Shailesh Goel Mob. : 8895477822

విశాఖ అభివృద్ధికి కాటన్ ప్రణాళికలు

ప్రజాశక్తి - కలెక్టరేట్

విశాఖ సాగర తీరం ఒక మనోహర దృశ్యం. ఉవ్వెత్తున ఎగసిపడే కెరటాలు, ఆనందాన్నందించే అలల సవ్వడి మనసును ఇట్టే దోచేస్తాయి. దరిని చేరే కెరటాలను అడ్డుకోవడానికి మేం సిద్ధం అంటూ ఎదురునిలిచే నల్లటి రాళ్లు ఇవన్నీ నగరవాసులకు, సందర్శకులకు కనువిందు చేస్తుంటాయి. కానీ ఈ నల్లటి రాళ్ల వెనుక అపరభగీరథుడు సర్ ఆర్థర్ కాటన్ చేసిన కృషి ఉందనే విషయం అందరికీ తెలియదు. ఏ ప్రాంతంలో పనిచేసినా ఆ ప్రాంత అభివృద్ధికి బాటలు వేసిన కాటన్ విశాఖను మహానగరంగా తీర్చిదిద్దేందుకు ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. అయినా వెరవక పట్టుదలతో శ్రమించి విజయ తీరాన్ని అందుకుని అందరితో 'శభాష్' అనిపించుకున్నారు.

సర్ ఆర్థర్ కాటన్‌ను విశాఖ స్మరించుకోవాల్సిన అవసరముంది. 179 ఏళ్ల క్రితం ఆయన వేసిన ప్రణాళికలే విశాఖను మహా నగరంగా తీర్చిదిద్దాయి. అయితే కాటన్ గురించి మనకెందుకు గోదావరి జిల్లా వాళ్లు చూసుకుంటారులే అనే వారూ నగరంలో ఉన్నారు. కానీ కాటన్ వల్లే విశాఖ అభివృద్ధి చెందిందని అతని గురించి తెలుసుకున్న వారు చెబుతారు. నగరంలో మనం సందర్శించి ఆనందించే బీచ్ రూపకల్పన, సహజ నౌకాశ్రయం నిర్మాణానికి ప్రణాళిక, పురాతనమైన చర్చి నిర్మాణం తదితరాలు సర్ ఆర్థర్ కాటన్ ఇంజినీరింగ్ ప్రతిభకు తార్కాణాలేనని ఆయన జీవితచరిత్ర పుస్తకంలోని కొన్ని పేజీలు చెబుతున్నాయి. నిత్యం సందర్శకుల కేరింతలతో నిండి ఉండే బీచ్‌లో ఎగసిపడే అలలను అడ్డుకునే రాళ్లు కాటన్ ఆలోచనలకు నిదర్శనాలుగా కనబడుతున్నాయి.

179 ఏళ్ల క్రితం 1844లో కాటన్ విశాఖ ప్రాంతంలో డివిజనల్ సివిల్ ఇంజినీర్‌గా పనిచేశారు. అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం విశాఖలో ఒక క్రైస్తవ దేవాలయం నిర్మించాలని, సముద్రం ఒడ్డున కెరటాల తాకిడిని తగ్గించాలని భావించి అందుకుగాను కాటన్‌ను అధికారిగా నియమించింది. ఆయన డాల్ఫిన్ కొండపై సైనికుల కోసం నిర్మించిన పాత భవనంలో నివసించేవారు. డాల్ఫిన్ కొండ పైనుంచి దిగువనున్న సముద్రాన్ని, చుట్టూ ఉన్న సుందర దృశ్యాలను ఆయన నిత్యం పరిశీలించేవారు. తీరం వద్దకు వచ్చే ఎత్తయిన సముద్ర కెరటాలను చూచి వాటి తీవ్రతను తగ్గించేందుకు పెద్ద పెద్ద బండరాళ్లను గుట్టలు గుట్టలుగా తీరం పొడవునా వేయించాడు. ఆయన చేసిన ఈ చర్యను చూసి పెద్ద పెద్ద ఇంజినీర్లు ఎగతాళి చేసి చిన్నబుచ్చారు. కాలక్రమేణా బండరాళ్ల వల్ల ఎంతో మేలు జరిగినట్లు వారే గుర్తించారు. కెరటాల తాకిడి నుంచి ఒడ్డుకు జరిగే నష్టం తగ్గింది. క్రమంగా విశాలమైన బీచ్ ఏర్పడింది. అదే నేడు పర్యాటక కేంద్రంగా ఆర్‌కె.బీచ్ విలసిల్లుతోంది. బీచ్‌లో నేడు మనకు కనిపించే నల్లటి రాళ్లు నాటి కాటన్ ఇంజినీరింగ్ ప్రతిభకు నిదర్శనాలు.

విశాఖ కోసం కాటన్ కన్న కలలివి

విశాఖను ఒక ఆదర్శవంతమైన రేవు పట్టణంగా చేయడానికి కాటన్ అప్పట్లో పలు సూచనలు చేశారు. పంజాబ్ నుంచి, గంగానది లోయ నుంచి సముద్రతీరాన్ని అనుసరించి కాలువలు తవ్వి విశాఖపట్నానికి నీరు తీసుకురావచ్చని అప్పట్లో ఆయన కలలు కనేవారట. విశాఖ కోసం 1844లో కాటన్ తన అధికారులతో ఇలా మాట్లాడారు. 'హిందూ దేశ తూర్పు తీరంలో చల్లటి వాతావరణం కలిగినది విశాఖపట్నమే. ఇంగ్లాండుతో వర్తకానికి అనువైన ముఖద్వారమిది. సముద్రాన్ని ఆనుకుని డాల్ఫిన్ కొండ ఉన్నందున అత్యుత్తమ సహజ నౌకాశ్రయం ఏర్పాటు ఇక్కడ సులభం. డాల్ఫిన్ పక్కనే ఉన్న స్థలం క్రమంగా ఒక మహా నగరంగా మారుతుంది. విశాఖ నుంచి రాయపూర్ వరకు కాఫీ, చెరకు, పండ్ల తోటలు పెంచేందుకు అవకాశం ఉంది. డాల్ఫిన్ కొండకు పట్టణం వైపున లోతట్టు హార్బరు, సముద్రం వైపున ఔటరు హార్బరు కట్టవచ్చు. ఔటరు హార్బరును గ్రానైట్ (నల్ల సేనాపురాయి)తో కట్టవచ్చు.' అని ఎన్నో విలువైన మాటలను ఆయన అప్పట్లో అధికారులకు చెప్పారు.

ఆనాడు ఆయన చేసిన సూచనలన్నీ మంచి ఫలితాలనిచ్చాయి. 1972 నాటికి ఒక్కొక్కటీ ఆచరణలోకి వచ్చి హిందుస్థాన్ షిప్‌యార్డ్ పనిచేసి విశాఖపట్నం హార్బరు అభివృద్ధి చెందింది. ఈ విషయాలన్నీ డెల్టా శిల్పి సర్ ఆర్థర్ కాటన్ పుస్తకంలో 43, 44, 45, 46 పేజీలలో చక్కగా పొందుపరచబడి ఉన్నాయి. విశాఖ మహానగరంగా అభివృద్ధి చెందుతుందని ఆనాడు చేసిన సూచన ఆయన దూరదృష్టికి నిదర్శనం. ఆయన చేసిన సూచనలు పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చి ఉంటే నేటి ఉత్తరాంధ్రకు నీటి సమస్య ఉండేది కాదు.

పల్లె టు పట్నం

విశాఖ పోర్టు రాకతో గణనీయమైన అభివృద్ధి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ

విశాఖ.. ఒకప్పుడు మత్స్యకార పల్లె. నేడు మహానగరం. ఇంతలా అభివృద్ధి చెందడంలో విశాఖ పోర్టు కీలకంగా మారింది. 1682 సంవత్సరంలో యాంకరేజ్ పోర్టుగా ఏర్పడినా బ్రిటిష్ వారి కాలంలో పూర్తిస్థాయి పోర్టుగా రూ.3.78 కోట్ల ఖర్చుతో 1927లో నిర్మాణ పనులు మొదలుపెట్టి 1933 అక్టోబర్ 7న మూడు బెర్తులతో పోర్టు ప్రారంభమైంది. విశాఖ పోర్టుకు వచ్చిన మొదటి నౌక 'జలదుర్గ'. ఎంతో మంది ఇంజినీర్లు చేసిన కృషి నేటికీ పోర్టును ప్రగతిపథాన నడిపిస్తోంది. నాడు పంచవర్ష ప్రణాళికల్లోని నిధులను కేటాయించడం వల్ల పోర్టు దినదినాభివృద్ధి చెందింది. 20 వేల మంది వరకూ 1980వ దశకంలో పోర్టులో ఉండేవారు. మరో 15 వేల మందికి పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేవి. 1991 తర్వాత ప్రయివేటీకరణ విధానాల దెబ్బ పోర్టును కుంగదీసింది. పిపిపి పేర పలు ప్రాజెక్టులను ప్రభుత్వాలు ప్రయివేటుకు అప్పగించేశాయి. ఒకప్పుడు విశాఖ పోర్టు 7560 ఎకరాలను కలిగి ఉంది. వీటిని కాజేసేందుకు కేంద్రం చేస్తున్న యత్నాలు నేడు ఆందోళన కలిగిస్తున్నాయి.

రికార్డుల మోత

దేశంలోని మేజర్ పోర్టులకు లీడింగ్ రోల్‌గా వైజాగ్ పోర్టు పేరు తెచ్చుకుంది. 'ఈస్ట్రర్న్ గేట్ వే ఆఫ్ ఇండియా'గా వైజాగ్ పోర్టుకే పేరు. కంటైనర్ రంగంలో స్టీల్, పవర్, పెట్రోలియం, మైనింగ్, కోల్, ఫెర్టిలైజర్లు వీటన్నిటినీ సరుకు రవాణా చేస్తోంది. గ్రీన్ పోర్టుగా దేశంలో అవార్డులను సొంతం చేసుకుంది. తాజాగా దేశంలో సరుకు రవాణాలో పోర్టు మూడో స్థానంలో నిలిచింది. 2023 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జులై వరకూ పోర్టుల పనితీరుపై కేంద్ర పోర్టులు, నౌకాయాన జల రవాణా శాఖ కార్యదర్శి రెండు రోజుల క్రితం సమీక్ష నిర్వహించారు. అందులో సరుకు పరిమాణం (కార్గో వాల్యూమ్), ప్రి బెర్తింగ్ డిటెన్షన్ సమయం , టర్నెరౌండ్ సమయం, ఔట్ పుట్ పర్ షిప్ బెర్త్ డే, ఐడల్ టైం ఎట్ బెర్త్ వంటి అంశాలను మంత్రిత్వ శాఖ పరిగణలోకి తీసుకుంది. ఈ అన్ని సూచీలలోనూ విశాఖపట్నం పోర్టు అథాటీ ప్రగతి కనబరిచింది. గత ఏడాదితో పోల్చుకుంటే నిర్థిష్ట సమయంలో పోర్టు 33.14 మిలియన్ టన్నుల సరుకును రవాణా చేసి సరుకు పరిమాణంలో 3 శాతం వృద్ధిని నమోదు చేసింది. ప్రి బెర్తింగ్ డిటెన్షన్‌లో 65 శాతం, టర్నెరౌండ్ సమయంలో 16 శాతం, అవుట్ పుట్ పర్ షిప్ బెర్తింగ్ డేలో 14 శాతం, ఐడల్ టైం ఎట్ బెర్త్‌లో 4 శాతం వృద్ధి నమోదు చేసింది. పోర్టు సాధించిన ప్రగతి పట్ల పోర్టు డిప్యూటీ ఛైర్మన్‌ను, విభాగాధిపతులు, సీనియర్ అధికారులు, ఉద్యోగులను పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు ప్రశంసించారు. పోర్టు ఈ ఘనతను సాధించడంలో మద్దతుగా నిలిచిన పోర్టు భాగస్వాములను (స్టివెడోర్స్)ను అభినందించారు. తాజా రికార్డుపై పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ ఆనందం వ్యక్తం చేశారు.

ఇంజినీరింగ్ కోర్సులతో ఉన్నతికి..

ప్రజాశక్తి- విశాఖపట్నం

వివిధ ఇంజనీర్లు ఉండవచ్చు. అన్ని ఇంజనీర్‌ల్లో ఒక విషయం సాధారణం. సమస్యలను పరిష్కరించడం, కొత్త గాడ్జెట్‌లు, ప్రక్రియలు, నిర్మాణాలను రూపొందించడం ద్వారా మానవ జీవితాలను మెరుగుపర్చడం. వివిధ ఇంజినీరింగ్ కోర్సులు చదువుకొని ప్రపంచంలో ఉన్నత శిఖరాలకు చేరుకున్న వారు ఎందరో ఉన్నారు. ఎంతో మంది ప్రసిద్ధ ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు, శాస్త్రవేత్తలుగా ఎదిగారు. ఇంజినీరింగ్ డే సందర్భంగా వారి గురించి...

సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య :

మోక్షగుండం విశ్వేశ్వరయ్య ప్రముఖ భారతీయ ఇంజనీర్. పండితుడు, రాజనీతిజ్ఞుడు. 1912 నుండి 1918 వరకు మైసూర్ దివాన్‌గా పని చేశారు. ఆయన 1955లో భారతరత్న అవార్డును కూడా పొందాడు. విశ్వేశ్వరయ్య 1861 సెప్టెంబర్ 15న జన్మించాడు. ఆయన తన ప్రాథమిక విద్యను చిక్కబల్లాపూర్‌లో పూర్తి చేశారు. బెంగుళూరులోని సెంట్రల్ కాలేజీ నుండి బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్‌ని పొందారు. ఆపై 1881లో మద్రాస్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా పనిచేశారు. తరువాత పూణెలోని ప్రఖ్యాత కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో సివిల్ ఇంజనీరింగ్ చదివాడు. దేశంలో పారిశ్రామికీకరణకు ఎంతో కృషి చేశారు. ఆయన జ్ఞాపకార్థం భారతదేశంలో ఇంజనీర్ దినోత్సవాన్ని జరుపుకుంటారు.

సత్య నాదెళ్ల

ప్రస్తుతం ఆయన మైక్రోసాఫ్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ)గా ఉన్నారు. నాదెళ్ల తెలంగాణలోని హైదరాబాద్ నగరంలో జన్మించారు. అతను బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నుండి పాఠశాల విద్యను అభ్యసించాడు. మణిపాల్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీని పొందారు. అతను విస్కాన్సిన్-మిల్వాకీ విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్‌లో ఎంఎస్ డిగ్రీని పూర్తి చేశారు. తరువాత అతను చికాగో యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుండి ఎంబిఎ పట్టా పొందారు.

నాగవర రామారావు నారాయణ మూర్తి :

నారాయణమూర్తి భారతీయ ఐటి పారిశ్రామికవేత్త. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు. మూర్తి 1946 ఆగస్టు 20న కర్ణాటకలోని కోలార్ జిల్లాలో జన్మించారు. అతను నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ నుండి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో పట్టభద్రుడయ్యాడు. తరువాత ఆయన కాన్పూర్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి మాస్టర్స్ డిగ్రీని పొందాడు. మూర్తి 1981లో ఇన్ఫోసిస్‌ను రూ.10,000 లేదా US$ 250 ప్రారంభ మూలధనంతో స్థాపించారు. ఇప్పుడు అది US$ 9.501 బిలియన్లకు చేరింది.

సతీష్ ధావన్ :



భారతదేశంలో ప్రయోగాత్మక ఫ్లూయిడ్ డైనమిక్స్ పరిశోధన యొక్క పితామహుడిగా సతీష్ ధావన్‌ను పిలుస్తారు. ధావన్ 1920 సెప్టెంబరు 25న శ్రీనగర్‌లో జన్మించారు. ఆయన లాహోర్‌లోని పంజాబ్ విశ్వవిద్యాలయం (ప్రస్తుతం పాకిస్తాన్) నుండి పట్టభద్రుడయ్యాడు, అక్కడ మెకానికల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీని, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్‌లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ పూర్తి చేశారు. యూనివర్సిటీ ఆఫ్ మిన్నెసోటా, మిన్నియాపాలిస్ నుండి ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో మాస్టర్ ఆఫ్ సైన్స్ పూర్తి చేశారు. కాలిఫోర్నియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఏరోనాటికల్ ఇంజనీరింగ్ డిగ్రీ చేశారు. ఆ తర్వాత గణితం, ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో డబుల్ పిహెచ్‌డి పూర్తి చేశారు. గ్రామీణ విద్య, రిమోట్ సెన్సింగ్, శాటిలైట్ కమ్యూనికేషన్స్‌లో ఆయన చేసిన కృషిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలోని ఉపగ్రహ ప్రయోగ కేంద్రానికి సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం అని పేరు పెట్టారు.

రఘురామ్ గోవింద్ రాజన్ :

రఘురామ్ రాజన్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 23వ గవర్నర్‌గా పని చేశారు. ఆయన 2003 నుండి 2007 వరకు అంతర్జాతీయ ద్రవ్య నిధిలో ప్రధాన ఆర్థికవేత్తగా కూడా పనిచేశారు. రాజన్ 1963లో మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జన్మించారు. అతను ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నుండి పాఠశాల విద్యను అభ్యసించాడు. ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రుడయ్యారు. ఆ తర్వాత అహ్మదాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో మేనేజ్‌మెంట్ డిగ్రీని పొందారు. పిహెచ్‌డి కూడా చేశారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్‌గా తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.

సత్యనారాయణ గంగారాం పిట్రోడా :

శామ్ పిట్రోడా అని కూడా పిలువబడే సత్యనారాయణ గంగారామ్ పిట్రోడా 1942 మే 4న జన్మించారు. అతను ప్రసిద్ధ టెలికాం ఇంజనీర్ ఆవిష్కర్త, వ్యవస్థాపకుడు, విధాన రూపకర్త. గుజరాత్‌లోని వల్లభ్ విద్యానగర్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. ఆ తర్వాత వడోదరలోని మహారాజా సాయాజీరావు యూనివర్సిటీ నుంచి ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. అతను చికాగోలోని ఇల్లినాయిస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ కూడా పొందాడు. అతను 1975లో ఎలక్ట్రానిక్ డైరీని కనుగొన్నాడు. దీని కోసం అతను హ్యాండ్-హెల్డ్ కంప్యూటింగ్ యొక్క తొలి మార్గదర్శకులుగా పిలువబడ్డాడు. సైన్స్, ఇంజనీరింగ్‌కు ఆయన చేసిన కృషికి గాను 2009లో పద్మభూషణ్ అవార్డు పొందారు.

డాక్టర్ ఎపిజె.అబ్దుల్ కలాం :

డాక్టర్ అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం భారతదేశం యొక్క క్షిపణి మనిషిగా పిలువబడ్డారు. ఆయన 2002 నుండి 2007 వరకు భారతదేశానికి 11వ రాష్ట్రపతిగా పనిచేశాడు. ఎపిజె.అబ్దుల్ కలాం 1931 అక్టోబరు 15న మద్రాసు ప్రెసిడెన్సీలో ఉన్న పంబన్ దీవిలోని రామేశ్వరంలో జన్మించారు. ఆయన 1960లో మద్రాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి పట్టభద్రుడయ్యాడు. తర్వాత డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ) యొక్క ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో శాస్త్రవేత్తగా చేరారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ షిల్లాంగ్‌లో "క్రియేటింగ్ ఎ లివబుల్ ప్లానెట్ ఎర్త్" అనే అంశంపై ఉపన్యాసం ఇస్తూ 2015 జూలై 27న కలాం మరణించారు.

సుందర్ పిచాయ్ :

పిచాయ్ 2004లో గూగుల్‌లో చేరారు. ప్రస్తుతం ఆయన గూగుల్ ఇంక్‌కి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ)గా పని చేస్తున్నారు. పిచాయ్ తమిళనాడు మధురైలో జన్మించారు. చెన్నైలోని అశోక్ నగర్ జవహర్ విద్యాలయంలో హైస్కూల్ విద్య పూర్తి చేశారు. ఖరగ్‌పూర్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి మెటలర్జికల్ ఇంజనీరింగ్‌లో ఇంజనీరింగ్ చేశారు. అతను మెటీరియల్ సైన్సెస్, ఇంజనీరింగ్‌లో స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం నుండి ఎంఎస్ డిగ్రీని కూడా పొందారు. అతను పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం యొక్క వార్టన్ స్కూల్ నుండి ఎంబిఎ చేశాడు.

వర్గీస్ కురియన్ :

కురియన్‌ను భారతదేశంలో శ్వేత విప్లవ పితామహుడిగా పిలుస్తారు. కురియన్ 1921 నవంబర్ 26న మద్రాసు ప్రెసిడెన్సీలోని కాలికట్‌లో జన్మించారు. మద్రాసులోని లయోలా కాలేజీలో భౌతికశాస్త్రంలో పట్టభద్రుడయ్యాడు. ఆ తర్వాత మద్రాసులోని గిండిలోని కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ నుండి మెకానికల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీని పొందారు.

ఇ.శ్రీధరన్

శ్రీధరన్‌ను మెట్రో మ్యాన్ ఆఫ్ ఇండియా అని పిలుస్తారు. భారతదేశంలో ప్రజా రవాణాను మెరుగుపరచడానికి ఆయన చాలా కృషి చేశారు. శ్రీధరన్ తన మాధ్యమిక విద్యను బాసెల్ ఎవాంజెలికల్ మిషన్ హయ్యర్ సెకండరీ పాఠశాలలో పూర్తి చేశారు. జెఎన్‌టియుకె అని పిలువబడే ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలోని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల నుండి సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు.

పారిశ్రామికీకరణకు బాటలు వేసిన మోక్షగుండం

ప్రజాశక్తి-విశాఖపట్నం

దేశంలో పేదరికాన్ని రూపుమాపాలంటే మన వ్యవసాయ పద్ధతులను ఆధునికీకరించడంతోపాటు అధునాతన పరిశ్రమలను ప్రారంభించడం కూడా అత్యంత అవశ్యమని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భావించేవారు. భారీ పరిశ్రమలను ఏర్పాటు చేయడం వల్ల అనేక చిన్న పరిశ్రమలు కూడా వాటికి అనుబంధంగా ఏర్పడతాయని, తద్వారా దేశాభివృద్ధి త్వరితగతిన జరుగుతుందని చెప్పేవారు. 'పారిశ్రామికీకరణ సాధించాలి లేదా నశించాలి. సమృద్ధిని సాధించాలి లేదా నశించాలి' అనేది ఆయన నినాదం. 'ప్లాన్‌డ్ ఎకానమీ ఫర్ ఇండియా' అనే పేరుతో రాసిన పుస్తకంలో దేశ పారిశ్రామిక సంపద పెంపొందించడానికి అవసరమైన ఒక సమగ్ర కార్యాచరణ పథకాన్ని విశ్వేశ్వరయ్య ప్రకటించారు.

మైసూరు దివానుగా ఆయన ఆ రాష్ట్ర పారిశ్రామికీకరణకు గట్టి పునాదులు వేశారు. విఎన్.సాంబశివఅయ్యర్ అనే నిపుణుడి సహకారంతో మైసూరు రాష్ట్రంలోని పారిశ్రామిక వనరులపై సమగ్ర సర్వే జరిపించారు. రాష్ట్రంలోని అటవీ వనరుల ఆధారంగా పారిశ్రామికాభివృద్ధి ఏవిధంగా చేయాలో పరిశీలన జరిపారు. ఆయన చేసిన కృషి ఫలితంగా ఇనుము ఉత్పత్తి చేసే కర్మాగారంతోపాటు, ప్రభుత్వరంగంలో సబ్బుల పరిశ్రమ, మంచిగంధపు నూనె కర్మాగారం, వివిధ లోహాల కర్మాగారాలు, అగ్గిపెట్టెల తయారీ పరిశ్రమ, ఇటుకలు, పెంకుల తయారీ పరిశ్రమలు, శ్రీకృష్ణ రాజేంద్ర నూలు ఉత్పత్తి కర్మాగారం, కేంద్ర ప్రభుత్వరంగంలో వస్త్ర పరిశ్రమ తదితర అనేక పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. అనేక కుటీర పరిశ్రమలను ప్రోత్సహించారు. మంచిగంధం చెక్కతోనూ, దంతంతోనూ బొమ్మలు తయారు చేసే పరిశ్రమలను, ఇతర పరిశ్రమలను ప్రోత్సహించారు. వీటన్నింటికీ తలమానికం భద్రావతిలో ఏర్పాటైన 'మైసూరు ఇనుము, ఉక్కు కర్మాగారం'. దీంతోపాటు కృష్ణరాజసాగర్ జలవిద్యుత్ కేంద్రం కూడా ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేశారు. బెంగళూరులో ఏర్పాటు చేసిన హిందూస్థాన్ ఏరోనాటిక్స్ వెనుక విశ్వేశ్వరయ్య కృషి ఎంతో ఉంది. ఈ విధంగా అనేక పరిశ్రమలను ప్రభుత్వ రంగంలోనే ప్రోత్సహించిన ఘనత విశ్వేశ్వరయ్యదే.

ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు

ఇంజనీర్స్‌డే శుభసందర్భంగా
సహచర ఇంజనీర్లకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు

రఘుపతి విజయ్‌కుమార్ ఎఇఇ
జలవనరులశాఖ, భీమునిపట్నం

Engineers' Day Greetings..

నిర్మాణ వైజ్ఞానిక రంగంలో భారతదేశపు విజయపతాకను
అత్యున్నత స్థాయికి ఎగురవేసిన విశ్వవిఖ్యాత ఇంజనీర్
భారతరత్న డా॥ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి
జయంతి సందర్భంగా విశాఖపట్నం పోర్టు అథార్టీ
సివిల్ ఇంజనీర్లకు ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు
M/S. LALITHA CONSTRUCTIONS
Visakhapatnam

ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు

విశ్వ విఖ్యాత ఇంజనీర్ భారతరత్న
శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి
జయంతి సందర్భంగా
ఇంజనీరింగ్ అధికారులకు
మా హృదయపూర్వక
ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
మరియు సిబ్బంది
ప్రజారోగ్య సాంకేతికశాఖ
విశాఖపట్నం.

ఇంజనీర్స్‌డే శుభాకాంక్షలు

ఇంజనీరింగ్ వృత్తికే భాష్యం పలికిన
మహనీయులు, భావి భారత ఇంజనీర్లకు
స్ఫూర్తి ప్రదాత, భారతరత్న
శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి,
జయంతి సందర్భంగా...
ఇంజనీర్స్ డే
శుభాకాంక్షలు....
P.KEDHAR NADH A.E.
T.RAJKUMAR A.E.
WATER SUPPLY, GVMC, ZONE-6

గొప్ప మేధావి.. మోక్షగుండం

(మొదటి పేజీ తరువాయి..) ఇంజినీరింగ్‌లో ఉన్నత శిక్షణకు బెంగుళూరులో వీలుండేది కాదు. మైసూరు సంస్థానం దివాన్‌గా ఉన్న రంగాచార్లు విశ్వేశ్వరయ్యకు విద్యార్థి వేతనం మంజూరు చేశారు. పూనా ఇంజినీరింగ్ కళాశాల నుంచి 1883 నవంబర్‌లో ఆయన ఎల్‌సిఇ, ఇసిఎల్ పరీక్షల్లో ముంబయి రాష్ట్రం మొత్తమ్మీదే ప్రథముడిగా ఉత్తీర్ణులయ్యారు. అత్యుత్తమ విద్యార్థిగా నిలిచిన ఆయన 'బర్కలే' బంగారు పతకం అందుకున్నారు.

వైవాహిక జీవితం

పూనాలో చదువుకునే రోజుల్లో సెలవులకు విశ్వేశ్వరయ్య చిక్‌బళ్లాపూర్ వచ్చేవారు. ఆ ఊరిలోనే ఉపాధ్యాయులుగా ఉన్న రామచంద్రశాస్త్రిగారి కుమార్తెతో ఆయనకు వివాహం జరిగింది. ఆ రోజుల్లో బాల్య వివాహాలు మామూలే. విశ్వేశ్వరయ్య తల్లి కోడలికి సావిత్రి అనే పేరు పెట్టింది. విశ్వేశ్వరయ్య భార్య, తల్లితో పూనాలో కాపురం పెట్టారు. ఆ వాతావరణం సరిపడకపోవడంతో తల్లి తిరిగి చిక్‌బళ్లాపూర్ వచ్చింది. 1888 అక్టోబర్ 7న విశ్వేశ్వరయ్యకు మగ సంతానం కలిగింది. ప్రసవానంతరం భార్య, బిడ్డ ఇద్దరూ మరణించారు. అనంతరం తల్లి ఆయనకు మరో వివాహం చేసింది. ఈసారి కూడా కోడలికి సావిత్రి అనే పేరు పెట్టింది. ఈసారి కూడా ప్రసవానంతరం భార్య, బిడ్డ కన్ను మూశారు. తల్లి వెంకటలక్ష్మమ్మ మూడోసారి కూడా వివాహం చేసింది. అయితే, ఆమెతో విశ్వేశ్వరయ్యకు సరిపడలేదు. దీంతో, మేనమామను సంప్రదించి ఆమెకు విడాకులిచ్చారు. జీవితాంతం ఆమెకు భరణం కూడా ఇచ్చారు.

తొలి కొలువు

ఇంజినీరింగ్ పరీక్షల్లో బొంబాయి రాష్ట్రంలోనే ప్రథముడిగా నిలవడం ఆయన జీవితాన్ని గొప్ప మలుపు తిప్పింది. రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి బొంబాయి ప్రభుత్వంలో ఉద్యోగం ఇవ్వడం ఆనాటి ఆనవాయితీ. దీని ప్రకారం 1884 మార్చి నెలలో విశ్వేశ్వరయ్య బొంబాయి రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ వర్క్స్ విభాగంలో అసిస్టెంట్ ఇంజినీరుగా నియమితులయ్యారు. పంజ్రా నదీ జలాలను దతారి గ్రామానికి 'సైఫన్' పద్ధతి ద్వారా సరఫరా చేసే బాధ్యతను బొంబాయి ప్రభుత్వం విశ్వేశ్వరయ్యకు అప్పగించింది. ఆ ప్రాంతం కొండలమయం. పైగా, విపరీతమైన వర్షాలు కురుస్తున్నాయి. అయినప్పటికీ, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆ పనిని విజయవంతంగా ఆయన పూర్తి చేశారు. ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు పొందారు. ఆ సమయంలోనే మలేరియా వ్యాధిబారిన పడటంతో తనను బదిలీ చేయాల్సిందిగా కోరారు. దీంతో, ఆయనను పూనాలో రహదార్లు, భవనాల విభాగానికి బదిలీ చేశారు.

విదేశాల్లో సైతం విశ్వేశ్వరుని సేవలు

1904లో విశ్వేశ్వరయ్య బొంబాయి రాష్ట్ర శానిటరీ ఇంజినీరుగా నియమితులయ్యారు. ఆ కాలంలో మన దేశం నుంచి ఇంగ్లాండ్‌కు సూయెజ్ కాలువ ద్వారా నౌకలు వెళ్లేవి. ఈ కాలువ ప్రవేశ ద్వారంవద్ద ఏడెన్ రేవు పట్టణం ఉండేది. ఈ పట్టణం పాలనా బాధ్యతలు బొంబాయి రాష్ట్రంపై ఉండేవి. ఏడెన్ పట్టణంలో నీటి సమస్య తీవ్రంగా ఉండేది. ఆ రోజుల్లో సముద్ర జలాలను ఆవిరిగా మార్చి, వాటిని గొట్టాల ద్వారా పట్టణానికి చేరవేసి తరువాత దానిని నీరుగా మార్చుకునేవారు. దీనివల్ల ఎంతో వ్యయం అయ్యేది. ఈ సమస్యను పరిష్కరించే పనిని బొంబాయి రాష్ట్ర ప్రభుత్వం విశ్వేశ్వరయ్యకు అప్పగించింది. 1906లో ఆయన ఏడెన్ పట్టణం వెళ్లారు. పట్టణానికి 18 మైళ్ల దూరంలోని లహేజ్‌వద్ద బావులు తవ్వి, చుట్టుపక్కల కొండల నుంచి వచ్చే వర్షపు నీటిని అందులో నిలువ చేసి, అక్కడి నుంచి ఆ నీటిని ఏడెన్ పట్టణానికి తరలించేవిధంగా విశ్వేశ్వరయ్య పథకం రూపొందించారు. ఈ పథకం ద్వారా ఏడెన్ పట్టణ నీటి సమస్య తీరింది. ఏడెన్ పట్టణంలో ప్రజారోగ్యం కోసం భూగర్భ మురుగు కాలువలు నిర్మించి అక్కడి ప్రజల మన్ననలందుకున్నారు విశ్వేశ్వరయ్య. ఆయన కృషిని ప్రశంసిస్తూ ప్రభుత్వం 'కెయిజర్-ఇ-హింద్' స్వర్ణ పతకంతో సత్కరించింది.

ఉద్యోగానికి రాజీనామా

భారతీయులపై బ్రిటిష్ అధికారులు చిన్నచూపు చూడటాన్ని విశ్వేశ్వరయ్య సహించలేకపోయేవారు. అన్నివిధాలా తాను చీఫ్ ఇంజినీర్ పదవికి అర్హుడినైనప్పటికీ, ఆ పోస్టును బ్రిటిష్‌వారికే కేటాయించడంపట్ల ఆయన ఎంతో ఆవేదన చెందారు. చివరకు దీనికి నిరసనగా ఆయన తన ఉద్యోగానికి 1908లో రాజీనామా చేశారు. ఆయన రాజీనామా లేఖను చూసిన గవర్నర్ సిడెన్‌హాం ఆశ్చర్యపోయారు. దీనిపై విశ్వేశ్వరయ్యకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. అప్పటికి ఆయన ఉద్యోగంలో చేరి 23 ఏళ్లు అయింది. మరో రెండేళ్లు పని చేస్తే పింఛను లభించేది. అయినప్పటికీ 'భారతీయుల ప్రతిభ'ను గుర్తించనప్పుడు పదవి ఎందుకు?' అని ప్రశ్నిస్తూ తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. గవర్నర్ ఆయనకు పూర్తి పింఛను మంజూరు చేస్తూ, రాజీనామాకు కూడా అంగీకరించారు.

హైదరాబాద్ సంస్థానంలో...

ప్రభుత్వోద్యోగానికి రాజీనామా చేసిన అనంతరం, అమెరికా, యూరప్, కెనడా తదితర దేశాల్లో పర్యటించారు. 1908 సెప్టెంబరు 28న హైదరాబాద్ నగరం మూసీనది వరద తాకిడికి గురైంది. నగరాన్ని వరదల నుంచి కాపాడి, మంచినీటి వసతి, నగర పునర్నిర్మాణం, భూగర్భ మురుగు కాలువలు నిర్మించాల్సిందిగా నైజాం నవాబు విశ్వేశ్వరయ్యను కోరాడు. 1909 ఏప్రిల్ 15న విశ్వేశ్వరయ్య ఆ పదవిని చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన మూసీ నది వరదలను అరికట్టేందుకు అవసరమైన పథకం రూపొందించే పని చేపట్టారు. మూసి, దాని ఉపనది ఇయాసి నదుల పరీవాహక ప్రాంతాలను విశ్వేశ్వరయ్య పరిశీలించారు. అనంతరం, (మిగతా 6లో..)

Engineers' Day Greetings..

ఇంజనీరింగ్ వృత్తికే భాష్యం పలికిన మహనీయులు,
భావి భారత ఇంజనీర్ల స్ఫూర్తి ప్రదాత, భారతరత్న
శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి,
జయంతి సందర్భంగా...
ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు....
- శ్రేయోభిలాషి

ఇంజనీర్స్‌డే శుభాకాంక్షలు

భారతరత్న ఇంజనీరింగ్ పితామహులు
శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి పటిష్టమైన
ఇంజనీరింగ్ విధానానికి రూకపల్పన చేసి ఎందరో ఇంజనీర్ల
భవిష్యత్‌కు పూనాధి వేసిన ఆ మహానుభావుని జయంతి
సందర్భంగా విశాఖపట్నం పోర్టు అథార్టీ సివిల్ ఇంజనీరింగ్
డిపార్టుమెంట్ వారికి ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు
P. GOVINDA REDDY INFRASTRUCTURE
ENGINEERS & CONTRACTORS
Visakhapatnam

Engineers' Day Greetings..

Our Tribute to the Greatest
Engineering Father of the Nation
SRI MOKSHAGUNDAM
VISVESVARAYA on
15th September Engineers Day
Wishing Every All Engineers a
Very Happy and Joyous Engineer's Day
ENGINEERING DIVISION
APTIDCO, Visakhapatnam

Engineers' Day Greetings

Our Tribute to the Greatest
Engineering Father of the
Nation on "ENGINEERS DAY"
WISHING EVERY
PORT AUTHORITY ENGINEERS
A VERY HAPPY AND
JOYOUS ENGINEER'S DAY
G.V.SUBBA RAO
PORT AUTHORITY CONTRACTOR,
Visakhapatnam.

Engineers' Day Greetings..

భారతీయ ఇంజనీరింగ్ రంగానికి ఊపిరి పోసిన
మహామేధావి, అంతర్జాతీయ స్థాయిలో
భారత జాతిని నిలిపిన మహనీయుడు
డా॥ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి
జయంతి సందర్భంగా భావి భారత ఇంజనీర్లకు
ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు
L.B.Prasad A.E.
S.S.S.H.K.K.Chakravarty A.E.
K.Tirnadha Kumar A.E.
P.Durga Prasad A.E.
A.Y.Hema Tara A.E.
APEPDCL
Visakhapatnam.

ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు

విశ్వ విఖ్యాత ఇంజనీర్ భారతరత్న
శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి
జయంతి సందర్భంగా
ఇంజనీరింగ్ అధికారులకు
మా హృదయపూర్వక
ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు
సూపరింటెండెంట్ ఇంజనీర్
మరియు సిబ్బంది
ప్రజారోగ్య సాంకేతికశాఖ
విశాఖపట్నం.

Engineers' Day Greetings..

Our Tribute to the Greatest Engineering
Father of the Nation
SRI MOKSHAGUNDAM
VISVESVARAYA
on 15th September Engineers Day
Wishing Every Mechanical Engineers
a Very Happy and Joyous
Engineer's Day
R.N.HARI KRISHNA
Chief Mechanical Engineer
Visakhapatnam Port Aurthority
M.V.RAVI KUMAR
Dy. Chief Mechanical Engineer
Visakhapatnam Port Aurthority
V.M.VENKATESWARA RAO
Superintending Enginner (Electronics)
Visakhapatnam Port Aurthority
T.KIRAN KUMAR
Executive Enginner (Electrical)
Visakhapatnam Port Aurthority


ఇంజనీర్స్‌డే శుభాకాంక్షలు
Our Tribute to the Greatest Engineering Father of the Nation
SRI MOKSHAGUNDAM VISVESVARAYA
on 15th September Engineers Day
Wishing Every Mechanical Engineers
a Very Happy and Joyous Engineer's Day
SBEC Projects Pvt. Ltd.

Engineer's Day Greetings
Our Tribute to the Greatest Engineering Father of the Nation SRI MOKSHAGUNDAM VISVESVARAYA
on 15th September Engineers Day
Wishing Every APEPDCL All Engineers
a Very Happy and Joyous Engineer's Day
K.SIVA KUMAR S.E.
S.MADHUSUDHANA RAO DY.E.E
P.MANMADHA RAO DY.E.E.
A.NAGESWARA RAO DY.E.E.
D.A.NAIDU E.E.
M.SRINIVASA MURTHY EE(QC&S)
A.PHANIKUMAR DY.E.E.
J.PRAMODKUMAR DY.E.E.(QC&S)
G.S.N.VARMA, DY.E.E.
APMSIDC TECH. STAFF OF DIVISION

Engineers' Day Greetings..

భారతీయ ఇంజనీరింగ్ రంగానికి
ఊపిరి పోసిన మహామేధావి అంతర్జాతీయ స్థాయిలో
భారత జాతిని నిలిపిన మహనీయుడు
డా॥ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి
జయంతి సందర్భంగా ఆంధ్రా యూనివర్సిటీ
ఇంజనీర్లకు ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు
P.D.VARMA
Civil Engineering Contractor
Visakhapatnam - 530 013

Engineers' Day Greetings..

Our Tribute to the Greatest Engineering
Father of the Nation
SRI MOKSHAGUNDAM VISVESVARAYA
on 15th September Engineers Day
Wishing All Engineers
a Very Happy and Joyous Engineer's Day
M.R.S.APPA RAO D.E.E.
GVMC, ZONE -6

ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు

భారతీయ ఇంజనీరింగ్ రంగానికి ఊపిరి పోసిన
మహామేధావి, అంతర్జాతీయ స్థాయిలో
భారత జాతిని నిలిపిన మహనీయుడు
డా॥ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి
జయంతి సందర్భంగా భావి భారత ఇంజనీర్లకు
ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు
G.Sirisha Gayathri D.E.E.
G.Lakshmi Narayana A.E.
S.M.Ahmad A.E.
Ravi Shankar A.E.
O.Lokeshwar Rao A.E.
DISTRIBUTION SUB DIVISION
APEPDCL, ZONE-1 VISAKHAPATNAM

అందరికీ సమాన అవకాశాలు.. అదే విశ్వేశ్వరయ్య ధ్యేయం

విశాఖపట్నం : సాంఘిక దురాచారాలను, ఛాందస భావాలను మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఎంతగానో వ్యతిరేకించేవారు. సమాజంలోని సాంఘిక, ఆర్థిక అసమానతలను రూపుమాపి అందరికీ సమానావకాశాలు కలిగించాలని ఆయన ప్రయత్నించారు. 1914 జూన్ 3న జరిగిన ఆర్థికాభివృద్ధి మండల సమావేశంలో ప్రసంగిస్తూ 'ఆర్థిక ప్రాతిపదికన పాశ్చాత్య దేశాలు అభివృద్ధి చెందాయి. అలా కాకుండా మన జాతీయ జీవనం మత ప్రాతిపదిక మీద, విధి రాతమీద సంపూర్ణంగా ఆధారపడి ఉంది. ఈ లోకంలో మానవుడు జన్మించడం, రాబోవు జన్మ ఇంకా మెరుగైనది కావాలని ప్రయత్నించడానికేగానీ, ఈ భూమిపై జన్మించడం సుఖాలను అనుభవించడానికి కాదన్నది హిందువుల విశ్వాసం. అందుకోసం వారు ఏవేవో పౌరాణిక నీతులను వల్లెవేస్తూ, కొన్ని నూతన భావాల్ని అంగీకరించినా, సమాజం మొత్తం మీద ప్రజల్లో ఆలోచనా శక్తి ఒక జడస్థితిని చేరుకుంది' అని విస్పష్టంగా చెప్పారు. 1917 జూన్ 3న మైసూరులో జరిగిన ప్రథమ సాంఘిక పౌరధర్మ సమావేశంలో మాట్లాడుతూ, 'వర్ణ వ్యవస్థ కారణంగా మన సమాజంలో అనేక అనర్థాలు కలిగి, జనాభాలో చెప్పుకో తగినంత శాతం ప్రజలు శాశ్వతంగా అంటరాని వారుగా మారారు. ఈ వ్యవస్థ తప్పకుండా మారాలి' అని చెప్పారు. గ్రామాల్లో ప్రబలుతున్న ముఠా రాజకీయాలు, వర్ణ వైషమ్యాల వల్ల ఎంతగానో మానవ శక్తి యుక్తులు వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాలను కూడా ఆయన నిరశించారు. శిశు మరణాలకు ముఖ్య కారణం బాల్య వివాహాలేనని, వీటిని మానాలని ఉద్బోధించారు. కులాంతర, శాఖాంతర వివాహాలు జరగాలని చెప్పేవారు.

విశ్వేశ్వరుడు అందుకున్న పురస్కారాలివే..

విశాఖపట్నం : విశ్వేశ్వరయ్యకు అనేక వేదికల నుంచి పురస్కారాలు అందుకున్నారు. భారత ప్రభుత్వం 1955 సెప్టెంబర్ 7న భారతరత్నను ప్రదానం చేసింది. 1904లో లండన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సివిల్ ఇంజినీర్స్ సంస్థ గౌరవ సభ్యత్వం, 1906 కెయిజర్-ఇ-హింద్ స్వర్ణ పతకం, 1911 కంపానియన్ ఆఫ్ ది ఇండియన్ ఎంపైర్ ఢిల్లీ దర్బారులో బిరుదు, 1921 కలకత్తా విశ్వ విద్యాలయంచే డిఎస్‌సి గౌరవ ప్రశస్తి, 1931 బొంబాయి విశ్వవిద్యాలయం నుంచి ఎల్‌ఎల్‌డి గౌరవ పట్టా, 1937 బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుంచి ఎల్‌ఎల్‌డి గౌరవ పట్టా, 1943 ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ (ఇండియా) గౌరవ శాశ్వత సభ్యులుగా ఎంపిక, 1944లో అలహాబాద్ విశ్వ విద్యాలయంచే డిఎస్‌సి గౌరవ పట్టా, 1947 ఆంధ్రా విశ్వవిద్యాలయంచే డిఎస్‌సి గౌరవ పట్టా, 1948 మైసూరు విశ్వ విద్యాలయంచే గౌరవ డాక్టరేట్, 1953 ఆంధ్రా విశ్వవిద్యాలయం నుంచి డి.లిట్ పట్టా, 1953 ఇనిస్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ (ఇండియా)చే విశిష్ట సభ్యత్వ సత్కారం, 1955 : భారతరత్న పురస్కారం, 1958 జాదవ్‌పూర్ విశ్వ విద్యాలయంచే డిఎస్‌సి గౌరవ పట్టా, 1958 రాయల్ ఏషియాటిక్ సొసైటీ కౌన్సిల్ (బెంగాల్)చే దుర్గాప్రసాద్ ఖైతాన్ మెమోరియల్ స్వర్ణపతక సత్కారం, 1959లో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ వారిచే విశిష్ట సత్కారం

షిప్‌యార్డ్‌కూ మోక్షగుండం సలహా

విశాఖపట్నం : దేశంలోని తొలి నౌకా నిర్మాణ కేంద్రం విశాఖపట్నంలోనే ఏర్పడిందనే విషయం అందరికీ తెలిసిందే. రెండో ప్రపంచ యుద్ధంలో బ్రిటిష్‌వారి యుద్ధ నౌకలను జర్మనీ బాంబర్లు అదేపనిగా ముంచివేశాయి. దీంతో, బ్రిటిష్ ప్రభుత్వం కొత్తగా నౌకలను నిర్మించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఇందులో భాగంగా భారతదేశంలో నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటు చేయాలని భావించారు. ఇందుకోసం విశాఖపట్నాన్ని ఎంపిక చేసి, షిప్‌యార్డ్ నిర్మించాల్సిందిగా వాల్‌చంద్ హీరాచంద్‌ను నాటి బ్రిటిష్ ప్రభుత్వం కోరింది. ఓడలు హార్బరు లోపలికి ప్రవేశించే మెయిన్ ఛానల్‌లో ఇసుక మేటలు వేస్తుండటంతో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. దీనిని అధిగమించేందుకుగానూ ఓడలు ప్రవేశించే మార్గానికి ఎదురుగా సముద్రంలో అడ్డుకట్ట నిర్మించాలి. అయితే, ఇది కష్టమని బ్రిటిష్ ఇంజినీర్లు భావించారు. దీంతో, వారు మోక్షగుండం విశ్వేశ్వరయ్య సలహా తీసుకున్నారు. ఈ ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించిన విశ్వేశ్వరయ్య అడ్డుకట్ట కట్టాల్సిన చోట రెండు పెద్ద ఓడలను సిమెంట్ దిమ్మలతో ముంచి ఉంచితే సమస్య పరిష్కారమవుతుందని సూచించారు. ఆ విధంగా విశాఖ షిప్‌యార్డ్ నిర్మాణంలో కూడా విశ్వేశ్వరయ్య సహాయ సహకారాలున్నాయి.

ఇంజనీర్స్‌డే శుభాకాంక్షలు

ఇంజనీరింగ్ వృత్తికే భాష్యం పలికిన
మహనీయులు, భావి భారత ఇంజనీర్లకు
స్ఫూర్తి ప్రదాత, భారతరత్న
శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి,
జయంతి సందర్భంగా...
ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు
J. Satyam Naidu
RAILWAY & CIVIL & ENGINEERING CONTRACTOR
D.No. 58-22-34/2A/19, Flat No. 503, Butchirajupalem
N.A.D.Kotha Road, Visakhapatnam-27.
E-mail : jsn2391@yahoo.co.in

Engineers' Day Greetings..

Our Tribute to the Greatest Engineering
Father of the Nation
SRI MOKSHAGUNDAM
VISVESVARAYA
on 15th September Engineers Day
Wishing Every Mechanical Engineers
a Very Happy and Joyous
Engineer's Day
R.N.HARI KRISHNA
Chief Mechanical Engineer & CE (STAT)
Visakhapatnam Port Aurthority
M.HARIYA
Chief Engineer (Incharge)
Visakhapatnam Port Aurthority
A.C.VIKAS
Superintending Enginner
Visakhapatnam Port Aurthority
K.DILEEP KUMAR
Executive Enginner (Projects)
Visakhapatnam Port Aurthority
ITDC Limited

Engineers' Day Greetings

మహోన్నత వ్యక్తిత్వం, మానవత్వం మూర్తి
భావించిన విశ్వవిఖ్యాత ఇంజనీర్ భారతరత్న
శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి,
జయంతి సందర్భంగా...
దేశ ప్రగతికి ప్రజాశ్రేయస్సుకే పునరంకితం
కావాలని కోరుతూ
ఇంజనీర్స్‌డే శుభాకాంక్షలు
ఎస్.శ్రీనివాస్ పర్యవేక్షక ఇంజనీర్
ఇంజనీరింగ్ విభాగం, గిరిజన సంక్షేమశాఖ

Engineers' Day Greetings..

భారతీయ ఇంజనీరింగ్ రంగానికి ఊపిరి పోసిన
మహామేధావి అంతర్జాతీయ స్థాయిలో
భారత జాతిని నిలిపిన మహనీయుడు
డా॥ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి
జయంతి సందర్భంగా భావి భారత ఇంజనీర్లకు
ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు
AHUVA ELECTRONICS & Tech.Ltd.,
SAMPATH HYDDRO TECHNOLOGY PVT.Ltd.
Visakhapatnam

Engineers' Day Greetings..

Our Tribute to the Greatest
Engineering Father of the Nation
SRI MOKSHAGUNDAM
VISVESVARAYAon
15th September Engineers Day
Wishing Every Port Authority
Civil Engineers a Very Happy and
Joyous Engineer's Day
M/s. CHAITANAYA CONSTRUCTIONS
Special Class & MES-Class-A Contractor
Akkayapalem, Visakhapatnam.

కెకె రైల్వే లైన్ ఇంజినీరింగ్ ప్రతిభకు తార్కాణం

ప్రజాశక్తి - విశాఖపట్నం

ఆంధ్రా ఊటీగా పిలవబడే అరకు మీదుగా విశాఖ-కిరండూల్ రైల్వే లైన్‌లో ఉంది. ఛత్తీష్‌గడ్ నుంచి ఇనుప ఖనిజాన్ని విశాఖ నగరానికి తరలించేందుకు అటవీ ప్రాంతంలో ఈ రైలుమార్గాన్ని ఇంజినీర్లు అభివృద్ధి చేశారు. విజయనగరం జిల్లా ఎస్.కోట సమీపంలోని బొడ్డవర ప్రాంతం నుంచి అరకులోయ సమీపంలోని కరకవలస వరకు రైలు ప్రయాణం ఎత్తయిన కొండల నడుమ సాగుతోంది. ఇక్కడ రైలు మార్గం వేసేందుకు కొండల్ని తొలిచారు. ఈ మార్గంలో మొత్తం 52 టన్నెల్స్ సొరంగాలు ఉన్నాయి. బొర్రా-చిమిడిపల్లి స్టేషన్‌ల మధ్య 900 మీటర్ల పొడవైన భారీ టన్నెల్ ఉంటుంది. ఈ టన్నెల్‌ను దాటేందుకు గానూ రైలుకు 20 నిమిషాలు పడుతుంది. మిగతా టన్నెల్స్ అన్నీ 200 మీటర్లలోపే ఉంటాయి. ఈ టన్నెల్స్‌లో ప్రయాణం అన్ని వయసుల వారికి మంచి అనుభూతినిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ మార్గంలో రోజూ 10 వరకూ గూడ్స్‌రైళ్లు, 2 ప్రయాణికుల రైళ్ల రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రయాణికుల సౌకర్యార్థం కిరండోల్‌కు ఉదయం సమయంలో పాసింజరు రైలు రాత్రివేళల్లో జగదల్‌పూర్ వంటి ఎక్స్‌ప్రెస్ రైలు ఉన్నాయి. ఘాట్ మార్గం కావడంతో రైలు మెల్లగానే ప్రయాణిస్తుంది. బొర్రా గుహలు మీదుగానే పట్టాలు ఉండడం మరో ప్రత్యేకత. రైలు ప్రయాణించే సమయమంతా దట్టమైన అటవీ ప్రాంతం గుండానే సాగుతోంది. అద్భుతమైన జలపాతాలు మధ్యమధ్యలో ఉంటాయి. ప్రకృతి అందాలు, రమణీయతకు పెట్టింది పేరైన అరకు ప్రాంతంలో ఈ గుహలు ఇంజినీరింగ్ శిల్పుల విశిష్టతకు నిదర్శనంగా వెలుగొందుతోంది. విశాఖ నుంచి అరకు ప్రయాణికుల సౌకర్యార్థం 'విస్టాడాం' ఎసి కోచ్‌ను వేశారు. అద్దాల రైలుగా దీనికి పేరు వచ్చింది. ఎసిలో కూర్చొని చల్లగా ప్రకృతి సోయగాలను తిలకించేందుకు దీన్ని ప్రవేశపెట్టారు.

అరకు ప్రయాణం.. అద్భుతం

విశాఖ-అరకు గుహల్లో ప్రయాణం ఒక మరచిపోని, చెరిగిపోని జ్ఞాపకం. బొర్రా-చిమిడిపల్లి స్టేషన్ల మధ్య 900 మీటర్ల టన్నెల్ పొడవు... రైలు దాటేందుకు 20 నిమిషాల సమయం... గుహల్లో ప్రయాణిస్తున్నంత సేపూ చీకటి... కొండ కోనల్లో కూ.. చుక్‌చుక్.. అంటూ రైలు ముందుకు సాగుతుంటే రైలులో ఉండే ప్రయాణికుల కేరింతలు.. చెప్పరాని అనుభూతిగానే చెప్పొచ్చు. గూడ్స్‌రైళ్లు 10 వరకూ రోజూ ప్రయాణం సాగిస్తుండగా, పాసింజరు రైళ్లు 2 ప్రయాణిస్తాయి. మొత్తం 52 టన్నెల్స్ (గుహలు) ఉంటాయి. ఇదంతా ఇంజినీర్లు చేపట్టిన అద్భుతమనే చెప్పాలి. అరకు వెళ్లాలంటే విశాఖ-కిరండూల్ ద్వారా వెళ్లొచ్చు.

ప్రతిభాశాలి.. పాలనాదక్షుడు

ప్రజాశక్తి-విశాఖపట్నం

మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజినీరుగానే కాకుండా పాలనాదక్షునిగా కూడా విశిష్ట కీర్తి ప్రతిష్టలు సంపాదించారు. మైసూరు రాష్ట్రంలో దివానుగా ఉన్న కాలంలో ఆ రాష్ట్ర పరిపాలనలో సమూల మార్పులు తీసుకొచ్చారు. ఏ సమస్యనైనా పరిష్కరించాలంటే శాస్త్రబద్ధంగా, ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని విశ్వేశ్వరయ్య నమ్మేవారు. మైసూరు ఆర్థిక వ్యవహార మండలి అనే సంస్థను ఏర్పాటు చేసి, దానికి స్వయంగా ఆయనే సారథ్యం వహించారు. విద్య, వ్యవసాయం, పరిశ్రమలు, వాణిజ్యం తదితర అంశాలను ప్రత్యేకంగా పరిశీలించేందుకుగా ఈ మండలిలో మూడు కమిటీలు నియమించారు. గణాంక వివరాలు సేకరించడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజల్లో విస్తృతంగా వ్యాపింపజేయడం, ప్రయోగాత్మకంగా ప్రజలకు శిక్షణ ఇచ్చి, వారు తొందరగా ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధించాలనే ప్రేరణ కలిగించేందుకు ఆ మండలికి రాష్ట్ర వ్యాప్తంగా శాఖోపశాఖలను నెలకొల్పారు. మైసూరు రాష్ట్రాన్ని మహారాజా చామరాజ వడియార్ బహద్దూర్‌కు అప్పగించే విధంగా వైస్రాయితో చర్చించి ఒప్పందం కుదర్చడంలో విశ్వేశ్వరయ్య ఘన విజయం సాధించారు. ఈ ఒప్పందం ఫలితంగా మహారాజా హోదా పెరగడంతోపాటు మరిన్ని అధికారాలు, స్వయం పరిపాలనా స్వేచ్ఛ లభించాయి. మైసూరు రాష్ట్రంలో ప్రజాస్వామ్య పద్ధతిలో పాలన సాగించేందుకు విశ్వేశ్వరయ్య ఎంతో కృషి చేశారు. రాచరికంలో ప్రజాస్వామ్యమేమిటని చాలామందికి ఆశ్చర్యం కలగవచ్చు. కానీ, ప్రజా ప్రతినిధులు తమ ప్రాంత సమస్యలను ప్రభుత్వానికి విన్నవించుకునే విధంగా విశ్వేశ్వరయ్య ఒక ప్రతినిధుల సభ ఏర్పాటుచేశారు. అందులో ప్రజల తరపున మాట్లాడగల కొందరిని ప్రతినిధులుగా నియమించారు. ఈ సభ రాష్ట్ర బడ్జెట్‌పై కూడా చర్చించే విధంగా మహారాజావారి అనుమతి సంపాదించారు. రానురానూ మరిన్ని అధికారాలు ఈ సభకు లభించాయి. స్థానిక స్వపరిపాలనను మెరుగుపరిచేందుకు కూడా

ఆయన అనేక చర్యలు తీసుకున్నారు. అంతవరకూ జిల్లా బోర్డులపై ఆధిపత్యం చెలాయిస్తున్న డిప్యూటీ కమిషనర్లను తొలగించి జిల్లా బోర్డు అధ్యక్షులుగా అనధికారులను నియమించారు. తాలూకా, జిల్లా బోర్డుల్లో ప్రజలచేత ఎన్నికయ్యే ప్రతినిధుల సంఖ్యను పెంచారు. ఆ సంస్థలకు ఎక్కువ మొత్తంలో ఆర్థిక వనరులు కూడా సమకూర్చారు. పాలనా యంత్రాంగం సక్రమంగా పని చేసేందుకుగానూ ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రతిభకు ప్రముఖ స్థానం కల్పించాలని ఆయన పట్టుపట్టారు. ఇండియన్ సివిల్ సర్వీస్ మాదిరిగా మైసూర్ సివిల్ సర్వీస్ పోటీ పరీక్షను ఆయన ఏర్పాటుచేశారు. దీనిద్వారా సమర్థులైనవారిని ప్రభుత్వోద్యోగాల్లోకి తీసుకునేవారు. ఆకస్మిక తనిఖీల ద్వారా పాలనాయంత్రాంగంలో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పడానికి విశ్వేశ్వరయ్య నిరంతరం ప్రయత్నించేవారు. తాను సకాలంలో విధులకు హాజరవడమే కాకుండా, ఉద్యోగులంతా సకాలంలో హాజరయ్యేలా చూసేవారు. ప్రజల కష్టసుఖాలు తెలుసుకునేందుకుగానూ తరచుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించేవారు. ప్రతి తాలూకాలో ఉన్న సహజవనరులను ప్రజల అవసరాలకు ఏవిధంగా వినియోగించాలో వివరించేవారు. ఆ విధంగా సూక్ష్మస్థాయి ప్రణాళికలు రూపొందించేవారు. విద్యారంగానికి విశేష ప్రాధాన్యత ఇచ్చిన ఆయన కొన్ని కేంద్రాల్లో నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. దీనిని రానురానూ రాష్ట్రవ్యాపితం చేశారు. 1917లో మైసూరు మహారాణి కళాశాలలో పట్టభద్ర స్థాయి వరకూ విద్యను ప్రవేశపెట్టి దానిని ప్రథమ శ్రేణి కళాశాలగా మార్చారు. ఆ ఏడాదే విద్యార్థినులకు ప్రత్యేకంగా హాస్టళ్లు కూడా ప్రారంభించారు. ఆనాటికి భారతదేశంలో తనకంటూ ప్రత్యేకించి ఒక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసుకున్న తొలి రాష్ట్రం మైసూర్. వృత్తి శిక్షణ కోసం 1913లో బెంగళూరులో జయచామరాజేంద్ర వృత్తి శిక్షణా సంస్థను ఏర్పాటు చేశారు. దీనికి విశ్వేశ్వరయ్య రూ.2 లక్షల విరాళం ఇచ్చారు. దివానుగా ఉన్నత స్థానంలో ఉన్నప్పటికీ కింది స్థాయిలో ఉద్యోగులందరినీ కలుపుకుపోవడంలోనూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ విశ్వేశ్వరయ్య మంచి పాలనాదక్షునిగా ఖ్యాతి గడించారు.

గొప్ప మేధావి.. మోక్షగుండం

(4వ పేజీ తరువాయి..) హైదరాబాద్ నగరానికి 13.5 కిలోమీటర్ల దూరంలో మూసీ నదిపై ఒకటి, 10.5 కిలోమీటర్ల దూరంలో ఇయాసి నదిపై మరోటి జలాశయాలు నిర్మించాలని, తద్వారా వరదలను అరికట్టవచ్చని సూచించారు. అయితే, ఈ పనులు పూర్తయ్యేవరకూ ఆయన హైదరాబాద్ సంస్థానంలో పని చేయలేదు. ఆ తరువాత ఐదారుసార్లు ఆయన హైదరాబాద్ సందర్శించి ఆ పనులు జరుగుతున్న తీరు పరిశీలించారు. 1930లో నైజాం నవాబు కోరిక మేరకు హైదరాబాద్ నగర ప్రజల అవసరాలు గుర్తించి, వాటిని తీర్చేందుకు అవసరమైన సూచనలు చేస్తూ విశ్వేశ్వరయ్య సమగ్ర నివేదిక అందించారు. హైదరాబాద్ నగర మురుగునీటి పారుదల పథకం కూడా రూపొందించారు. బ్రిటిష్ రెసిడెంట్ కోరిక మేరకు సికింద్రాబాద్‌కు కూడా మురుగునీటి పారుదల పథకం రూపొందించారు.

మైసూరు సంస్థానంలో...

మైసూరు మహారాజా కోరికపై 1909 నవంబరు 15న విశ్వేశ్వరయ్య మైసూరు సంస్థానం చీఫ్ ఇంజినీరుగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన మూడేళ్లపాటు అందించిన విశిష్ట సేవలకు సంతృప్తి చెందిన మహారాజా విశ్వేశ్వరయ్యను 1912లో దివాన్‌గా నియమించారు. ఈ కాలంలోనే ఆయన కృష్ణరాజసాగర్ ఆనకట్ట జలవిద్యుచ్ఛక్తి పథకం, భాద్రావతి ఉక్కు కర్మాగారం, బ్యాంక్ ఆఫ్ మైసూర్, మైసూరు యూనివర్సిటీ, మైసూర్ శాండల్ సబ్బులు, కన్నడ సాహిత్య పరిషత్తువంటివెన్నో ఆయన హయాంలోనే రూపుదిద్దుకున్నాయి. విద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధికి కూడా ఎంతో కృషి చేశారు. మహారాజాతో దూరం పెరగడంతో ఆయన 1918 డిసెంబర్ 9న దివాన్ పదవికి రాజీనామా చేశారు.

దేశవ్యాప్తంగా సేవలు

తదనంతర కాలంలో ఆయన సేవలు దేశవ్యాప్తంగా విస్తరించాయి. 1937లో ఒడిశాలోని మహానది వరదలవల్ల అపారమైన నష్టం జరిగింది. ఈ వరదల నిరోధానికి తగు సూచనలివ్వాల్సిందిగా విశ్వేశ్వరయ్యను గాంధీజీ కోరారు. అప్పటికి విశ్వేశ్వరయ్య వయస్సు 76 సంవత్సరాలు. వయస్సు మీద పడుతున్నా మహానదీ పరీవాహక ప్రాంతాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించి, సముచిత పథకాన్ని సూచించారు. ఒడిశా ప్రభుత్వం ఆ పథకాన్ని అమలు చేసింది. ఒడిశా ప్రభుత్వం తనకు పంపిన గౌరవ ధనాన్ని ఆయన తిప్పి పంపుతూ, గాంధీజీ ఆదేశం మేరకే తాను సేవలు అందించానని పేర్కొన్నారు. 1939లో బెంగుళూరులో విమాన కర్మాగార పథకం రూపకల్పనలో కూడా ఆయన తన సేవలు అందించారు. విశాఖపట్నంలోని హిందూస్థాన్ షిప్‌యార్డ్ నిర్మాణంలో ఎదురైన అవరోధాన్ని అధిగమించేందుకు ఆయన చక్కని సూచన అందించారు. 1945లో గంగానదిపై వంతెన నిర్మించాలని రైల్వే బోర్డు నిశ్చయించింది. ఈ వంతెనను ఎక్కడ నిర్మించాలనే విషయమై భిన్నాభిప్రాయాలు తలెత్తాయి. ఈ అంశాన్ని నిష్పక్షపాతంగా పరిశీలించి సరైన సూచన ఇవ్వాల్సిందిగా విశ్వేశ్వరయ్యను నాటి ప్రధాని నెహ్రూ కోరారు. అప్పటికి 90 ఏళ్లు దాటినా, విశ్వేశ్వరయ్య తన సమ్మతి తెలిపారు. అనంతరం బి.సి.బైజాల్, బి.బి.వర్మ, వి.పి.భండారీ, పి.బి.అద్వానీలను తనకు సహాయకులుగా నియమించాల్సిందిగా కోరారు. ఈ సమితి కార్యదర్శిగా బైజాల్‌ను నియమించారు. ఈ సమితి కార్యక్రమాలకు, పర్యవేక్షణకు ఒక రైలుబండిని, నదిపై ఎత్తు నుంచి పరిశీలించడానికి ఒక విమానం ఏర్పాటు చేశారు. ఈ సమితి పాట్నా, కలకత్తా, ఖాట్మండ్ తదితర ప్రాంతాలకు వెళ్లి అనేకమంది అభిప్రాయాలు సేకరించింది. అన్ని అంశాలూ పరిశీలించి మొఖామే వద్ద వంతెన నిర్మించాల్సిందిగా సూచించారు. ఈ వంతెన నిర్మాణం 1953లో ప్రారంభమై, ఆరేళ్లలో పూర్తయింది.

నిండు నూరేళ్లూ జీవితం

చదివింది ఇంజనీరింగే అయినా... వ్యవసాయం... నీటి పారుదల... పాలనా వ్యవహారాలు... పరిశ్రమలు... ఇలా ఎన్నో రంగాల్లో విశిష్ట సేవలు అందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి. విశ్వేశ్వరయ్యవంటి వ్యక్తి ఇటీవలికాలంలో మరొకరు కనపడరు. అటువంటి విశిష్ట వ్యక్తి 101 సంవత్సరాల సంపూర్ణ జీవితం గడిపి... 1962 ఏప్రిల్ 14 ఉదయం 6.15 గంటలకు బెంగుళూరులో తుది శ్వాస విడిచారు. భారతదేశ చరిత్రలో కీర్తిశేషులుగా నిలిచిపోయారు.

వందేళ్లు దాటినా చెక్కు చెదరని కట్టడాలు

☞ చరిత్రకు సాక్షాలుగా కలెక్టరేట్, కెజిహెచ్, ఎయు, ఎవిఎన్, క్వీన్ మేరీ స్కూల్, కమిషనరేట్, జడ్జి కోర్టు భవనాలు

☞ ఇంజినీర్ల ప్రతిభకు తార్కాణాలు

విశాఖపట్నం కలెక్టరేట్

ప్రజాశక్తి-కలెక్టరేట్

వందేళ్ళ దాటినా నేటికీ చెక్కుచెదరని ఈ చారిత్రక కట్టడాలు అద్భుత ఇంజినీరింగ్ ప్రతిభకు తార్కాణాలు. ఒక విధంగా చెప్పాలంటే నాటి నైపుణ్యానికి, ప్రాభవానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయి. ఈ కట్టడాలు విశాఖకు వన్నె తెచ్చాయి. వీటిలో కొన్ని కట్టడాలు నేడు సేవా కేంద్రాలుగానూ మారాయి. కలెక్టరేట్, కెజిహెచ్, ఆంధ్ర విశ్వకళాపరిషత్, ఎవిఎన్, క్వీన్‌మేరీ స్కూల్, కమిషనరేట్, జడ్జి కోర్టులు, ఆంధ్రా మెడికల్ కళాశాలలు చరిత్రకు ఆనవాళ్లుగా భాసిల్లుతున్నాయి. కలెక్టరేట్ నిర్మాణం పూర్తయి వందేళ్ళ దాటిందంటే అతిశయోక్తి కాదు.

కలెక్టరేట్

బ్రిటిష్ పాలకుల సాంకేతిక నైపుణ్యానికి, పనితీరుకు విశాఖ కలెక్టరేట్ భవన నిర్మాణం ఓ మచ్చు తునక. శతాబ్దానికిపైగా ప్రజలకు సేవలందిస్తూ నేటికీ చెక్కు చెదరలేదు. ప్రస్తుతం ఈ భవనం ఉన్న ప్రదేశంలో 1865కు పూర్వం కూడా కలెక్టర్ కార్యాలయమే ఉండేది. ఇంగ్లాండు నుంచి సముద్రయానం ద్వారా చేరుకోవడానికి వీలుగా ఉండడంతో ఆంగ్లేయులు విశాఖ కేంద్రంగా పరిపాలన సాగించారు. బ్రిటీష్ పాలకులు తమ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని పాత భవనం స్థానంలో కొత్తగా భవనాన్ని నిర్మించారు. రాళ్లు, ఇసుక, చెక్కసున్నం తదితర నిర్మాణ సామగ్రితో చేపట్టిన ఈ భవన నిర్మాణ పనులు 1865లో ఆరంభమై 1914 నాటికి పూర్తయ్యాయి. అత్యధిక భాగం రాళ్లతో నిర్మించారు. ఇతర నిర్మాణ సామగ్రి, స్టీలు ప్రత్యేకంగా ఇంగ్లాండు నుంచి రప్పించారు. భవనంలోకి గాలి, వెలుతురు బాగా వచ్చేలా సీలింగ్, వెంటిలేటర్లు ఏర్పాటు చేశారు. బ్రిటిష్ పాలకులు ఊహించినట్లే కలెక్టరేట్ ఎన్నో ప్రభుత్వ కార్యాలయాలకు నెలవుగా మారింది. కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అదనపు జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, ఆర్‌డిఓ, పౌర సరఫరాల అధికారి, ప్రణాళికాధికారి, జిల్లా ఖజానాధికారి, భూపరిరక్షణాధికారి, జిల్లా సర్వే కొలతల అధికారి తదితరాల కార్యాలయాలతో పాటు, చిన్న మొత్తాల పొదుపు సంస్థ, ఎన్‌జిఒ హోమ్, తపాల, ఎస్‌బిఐ, వక్ఫ్‌బోర్డు తదితర 20కిపైగా సెక్షన్లు ఈ భవనంలో విధులు నిర్వహిస్తున్నాయి.

కమిషనరేట్

బ్రిటిష్ కాలంలో నిర్మించిన భవనాల్లో విశాఖ పోలీసు కమిషనరేట్ కూడా పేరుగాంచింది. భారతదేశానికి మరో సంవత్సరంలో స్వాతంత్య్రం సిద్ధిస్తుందనగా పోలీసు కమిషనరేట్‌లో పోలీసుల బూట్లు, ఖాకీ దుస్తుల అలికిడి వినిపించింది. 1946లో 18 మంది సిబ్బందితో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు (ఎస్‌పి) శాంతి భద్రతల ప్రధాన కేంద్రంగా ఏర్పాటైంది. ఆ భవనాన్ని నేడు పోలీసు కమిషనరేట్‌గా పిలుస్తున్నారు.

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు స్థాపనకు 1910లో బీజాలు పడ్డాయి. తెలుగు నేలపై ఆనాడు ఒక్క విశ్వవిద్యాలయమూ లేకపోవడం అప్పటి పెద్దలను ఆలోచింపజేసింది. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని మద్రాసు విశ్వవిద్యాలయాన్ని ఆశ్రయించాల్సి రావడం, అక్కడ తమిళుల ఆధిపత్యం ఆంధ్రులను మనస్తాపానికి గురిచేసింది. ఈ పరిస్థితుల్లో కొండా వెంకటప్పయ్య, భోగరాజు పట్టాభి సీతారామయ్య, తెలుగువారికి ఒక విశ్వవిద్యాలయం కావాలని 1910 నుంచి పత్రికల్లో వ్యాసాలు ద్వారా, బహిరంగ ఉపన్యాసాల ద్వారా బ్రిటిష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీని కోసం ఆంధ్ర మహాసభలో తీర్మానాలు కూడా చేశారు. 1919లో వేసిన శాడ్లర్ కమిషన్ సిఫార్సుల మేరకు 1920లో మద్రాసు విశ్వవిద్యాలయం సెనేట్‌లో ఆంధ్రులకు ప్రత్యేక యూనివర్సిటీ ఏర్పాటుచేయాలని తీర్మానం చేశారు. దివాన్ బహదూర్ గోవింద రాఘవయ్య అధ్యక్షతన 18 మంది సభ్యులతో 1920లో బ్రిటిష్ ప్రభుత్వం నియమించిన కమిటీలో డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డి, శాసనసభలో విద్యా మంత్రి అన్నెం పరశురాం పాత్రో ఆంధ్ర విశ్వవిద్యాలయం బిల్లును ప్రతిపాదించారు. 1926లో అది చట్టమైంది. 1926 జనవరి 26న పోర్టు సెయింట్ జార్జి విశ్వవిద్యాలయం ఏర్పాటుకు గవర్నర్, గవర్నర్ జనరల్ అనుమతి లభించినట్లు గెజిట్‌లో ప్రచురించారు. కేవలం నాలుగు బోధనాంశాలతో 1926 ఏప్రిల్ 26న ఆంధ్ర విశ్వవిద్యాలయం బెజవాడ మ్యూజియంలో లాంఛనంగా ప్రారంభమైంది. ఆరుగురు అధ్యాపకులు, 20 మంది పరిశోధకులు పనిచేసేవారు. 1930లో ఎయు బెజవాడ నుంచి విశాఖపట్నానికి మారింది. బ్రిటిష్ సాంకేతిక పరిజ్ఞానంతో రాళ్లతో ఇక్కడ భవనాలు నిర్మించారు.

భీమిలి జోనల్ (మున్సిపల్) కార్యాలయం

భీమిలి జోనల్ (మున్సిపల్) కార్యాలయానికి 150 ఏళ్లకు పైగా చరిత్ర ఉంది. 17వ శతాబ్దంలో డచ్చివారు సముద్ర వ్యాపారానికి రావడంతో భీమిలి ఓడరేవుగా గుర్తింపు పొందింది. దేశంలోనే ప్రముఖ ఓడరేవుగా డచ్చి హయాంలోనే భీమిలి అభివృద్ధి చెందింది. అప్పట్లో పట్టణ ప్రజలకు సౌకర్యాలు కల్పించడానికి, సేవలందించడానికి భీమిలిలో ఒక స్వచ్ఛంద సంస్థ ఏర్పడింది. 1814లో పట్టణ ప్రజలకు సేవలందించేందుకు రెగ్యులేషన్ యాక్టును రూపొందించారు. కమిటీలు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఇళ్లపై పన్నులు విధించే అధికారం కమిటీలకు కల్పించారు. 1842లో బెంగాల్ చట్టాన్ని ప్రవేశపెడుతూ పట్టణ లక్షణాలు కలిగిన ఏ ప్రాంతాన్నైనా మూడింత రెండు వంతుల ప్రజలు అంగీకరిస్తే మున్సిపాల్టీగా మార్పు చేసుకునే అవకాశం కల్పించారు. 1850 ఆగస్టు 19న ప్రవేశపెట్టిన ఇండియా యాక్టును అనుసరించి మద్రాసు ప్రెసిడెన్సీలో మొట్టమొదటిగా 1871లో భీమిలి మున్సిపాల్టీ ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి అదే కార్యాలయంలో పాలన సాగింది.

జడ్జి కోర్టు

జడ్జికోర్టు - సెంట్రల్ జైలు

1923లో నిర్మించిన జిల్లా కోర్టు భవనాలు నేటికీ చెక్కు చెదరలేదు. ఈ భవనాలు నిర్మించడానికి ముందు జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఉన్న డచ్చి భవనంలో జిల్లా జడ్జి కోర్టు ఉండేది. మేడపై భాగంలో ఉన్న విశాలమైన పెద్ద హాల్‌లో కోర్టు నడిచేది. 1864-1879 మధ్య విశాలమైన స్థలం (ఆశీలుమెట్ట)లో సెంట్రల్ జైలు నిర్మించారు. సెంట్రల్ జైలును అడవివరం తరలించిన తరువాత ఆ భవనాలను కూల్చివేసి, ఈ స్థలంలో వైఎస్ఆర్ సెంట్రల్ పార్కు నిర్మించారు.

క్వీన్ మేరీ స్కూల్

విశాఖ నగరంలో సుమారు 100కుపైగా మున్సిపల్ పాఠశాలలు ఉన్నా బ్రిటిష్ కాలం నుంచి ప్రభుత్వ నిర్వహణలో నడుస్తున్న పాఠశాల మాత్రం క్వీన్ మేరీ స్కూల్ ఒక్కటే. బ్రిటిష్ పాలకుల హయాంలో ప్రారంభమైన పాఠశాలలన్నీ క్రిస్టియన్ మిషనరీ సంస్థల నిర్వహణలో నడుస్తుండగా ఈ పాఠశాల మాత్రం ప్రభుత్వ నిర్వహణలోనే కొనసాగడం విశేషం. నగర పరిధిలో తొలి ప్రభుత్వ పాఠశాల ఇదే కావడం మరో విశేషం. ఇప్పటి పాతపోస్టాఫీసు ప్రాంతంలో బ్రిటిష్ పాలకులు 1700 దశకంలో ఒక భవనాన్ని నిర్మించారు. పాతపోస్టాఫీసు ప్రాంతంలో సెయింట్ ఎలాసిస్, సెయింట్ జాన్స్ ప్యారిస్ తదితర పాఠశాలలు ఉండేవి. ఈ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు ఇప్పటి క్వీన్‌మేరీ భవనంలోని టీచర్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ పొందేవారు. కొంత కాలం తరువాత అప్పటి బ్రిటిష్ కింగ్ జార్జి భార్య క్వీన్‌మేరీ పేరుమీదుగా ఈ పాఠశాలను ప్రారంభించారు. దేశానికి స్వాతంత్య్రం లభించిన తరువాత 1952లో ఇక్కడ ప్రభుత్వ బాలికల పాఠశాలను ప్రారంభించారు. కాని క్వీన్‌మేరీ పాఠశాల పేరును మాత్రం అలాగే కొనసాగించారు.

ఆంధ్రా యూనివర్సిటీ

ఎవిఎన్‌కు 160 ఏళ్లు...

1860లో విశాఖ నగరంలోని 'వెర్నాక్యులర్ స్కూల్'గా ప్రారంభమైంది. 1866లో హైస్కూల్‌గా మారింది. 1878లో హిందూ కళాశాలగా కళాశాల స్థాయికి చేరుకుంది. అనంతరం ఎవిఎన్‌గా అవతరించింది. యూరోపియన్ విద్యాంసుడు వింక్లర్ ఈ విద్యాలయానికి మొదటి హెడ్ మాస్టర్‌గా పనిచేశారు. ఈ కళాశాలలో చదవినవారు రాజకీయ నేతలుగా, రచయిత్రలుగా, పారిశ్రామిక వేత్తలుగా, శాస్త్రవేత్తలుగా ఎదిగారు.

ఆంధ్రా మెడికల్ కళాశాల

1902లో కేవలం పది సీట్లతో ప్రారంభమైన డైమండ్ జూబ్లీ మెడికల్ స్కూల్ ప్రతిష్టాత్మకమైన ఆంధ్రా మెడికల్ కళాశాలగా రూపుదిద్దుకుంది. రాష్ట్రంలో ఇదే తొలి వైద్య కళాశాల. అప్పట్లో దేశంలోని ఐదు వైద్య కళాశాలల్లో ఇదీ ఒకటి. 1941లో దీనికి మెడికల్ కౌన్సిల్ గుర్తింపు లభించింది. నాటి బ్రిటిష్ పాలకులతో పాటు, అనకాపల్లికి చెందిన మహారాజా నారాయణగజపతిరావు, రాణి చిట్టి జానకియమ్మ, జిల్లా మెడికల్ అండ్ శానిటరీ అధికారి కల్నల్ లీపింగ్ వెల్ కలిసి పది మంది విద్యార్థులతో 1902లో డైమండ్ జూబ్లీ మెడికల్ స్కూల్ స్థాపించారు. 1923 జులై 19న అప్పటి మద్రాసు ప్రోవిన్స్ ముఖ్యమంత్రి పానగల్ రాజా, ఆరోగ్య మంత్రి పానుగంటి రామ రాయసం వైద్య కళాశాలను ప్రారంభించారు. ఈ కళాశాలను అప్పటిలో వైజాగ్‌పట్నం వైద్య కళాశాలగా పిలిచేవారు. 1924లో ఈ కళాశాలలో తొలి విద్యార్థి చేరారు. తొలుత మద్రాసు యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న దీన్ని 1926లో ఆంధ్రా యూనివర్సిటీకి అనుబంధంగా మార్చారు. తరువాత ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌కు అనుబంధమైంది. 1923లో 32 సీట్లు ఉంటే 1963 నాటికి అవి 150కి పెరిగాయి. 1940 మార్చి 9న కళాశాల పేరును ఆంధ్రా మెడికల్ కళాశాలగా మార్చారు. దీని భవనాలు నాడు నిర్మించినవే.

కెజిహెచ్

ఉత్తరాంధ్రతోపాటు ఒడిశా, చత్తీస్‌ఘడ్ ప్రాంతాలకు పెద్ద దిక్కయిన కింగ్ జార్జి ఆసుపత్రి(కెజిహెచ్)కు 150 సంవత్సరాలకు పైగా చరిత్ర ఉంది. విశాఖలో అతి పురాతనమైన ఈ ఆసుపత్రి ఒక అద్దె భవనంలో 1845లో రూ.17,200 పెట్టుబడితో సివిల్ ఆసుపత్రిగా ప్రారంభించారు. 1857లో విశాఖపట్టణానికి చెందిన అంకితం వెంకట జగ్గారావు సహకారంతో ఆసుపత్రి భవనాన్ని నిర్మించారు. 1858 చివర్లో విజయనగరం, బొబ్బిలి రాజుల సహకారంతో కొత్త భవనంలోకి మార్చారు. అప్పట్లో ఇది 30 పడకల ఆసుపత్రిగా ఉండేది. క్రమంగా మరిన్ని భవనాలు నిర్మించారు. 1880 నుంచి శస్త్ర చికిత్సలు ప్రారంభించారు. 1913 నాటికి పడకల సంఖ్య 83కి పెరిగింది. భావనగర్ మహరాజ్ 1923లో దీని పేరును నాటి బ్రిటిష్ రాజు జార్జిపేరు మీద కింగ్ జార్జి ఆసుపత్రి (కెజిహెచ్)గా మార్చారు. 1923 జులై 19 అప్పటి మద్రాసు గవర్నర్ దివాన్ బహదూర్ రాజా పానుగంటి రామారాయసం ప్రారంభించారు. 1900 నుంచి కెజిహెచ్ అంచెలంచెలుగా అభివృద్ధి చెందింది. 1958లో 1033 పడకల సంఖ్య పెరిగింది. ప్రస్తుతం 1037 పడకలున్నాయి. నాడు నిర్మించిన కెజిహెచ్ భవనాలు నేటికీ చెక్కుచెదరలేదు.

ఆంధ్ర మెడికల్ కళాశాల

ఎవిఎన్ కాలేజీ

దేశభక్తి, పనిలో నైపుణ్యతతోనే దేశ ప్రగతి : మోక్షగుండం

ప్రజాశక్తి- విశాఖపట్నం

ఉద్యోగిగా ఉన్నా, బాధ్యుడైన అధికారిగా ఉన్నా మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఎప్పుడూ పని గురించే తపనపడేవారు. ఆ శ్రద్ధే ఆయణ్ని ఆ స్థాయికి చేర్చింది. ఏ ఒక్కరైనా పని చేయకుండా ఉండటాన్ని ఆయన సహించలేకపోయేవారు. 'మన దేశ దౌర్భాగ్యం సోమరితనం. దూరంగా ఉండి చూస్తే అందరూ పనిచేస్తున్నట్టు కనబడతారు. దగ్గరగా చూస్తే ఒక్కడు మాత్రమే పని చేస్తూంటాడు. ఒకడు గోళ్ల గిల్లుకుంటూ కూచుంటాడు. మరొకడు నడుం వాలుస్తాడు. ఇంకొకడు వీళ్లతో కబుర్లు చెప్తాడు. ఇదే మన ముఖ్యమైన లోపం' అని అనేవారు. దివానుగా ఉన్నకాలంలో విశ్వేశ్వరయ్య ఓ గ్రామానికి వెళ్లారు. గ్రామస్తులు ఆ ఊరిలో బాగా పేరొందిన వ్యక్తిని చూపుతూ, 'నలుగురు తినగల తిండి అతనొక్కడే తినగలడు' అని చెప్పారు. అప్పుడు విశ్వేశ్వరయ్య 'నలుగురు చేసే పని ఆ ఒక్కడే చేయగలడా?' అని అడిగారట. పని ప్రాధాన్యత గురించి ఒకానొక సందర్భంలో చెప్తూ 'గుర్తుంచుకో. నీ పని కేవలం రైలు క్రాసింగును ఊడ్చడమే కావచ్చు. కానీ, ప్రపంచంలో మరెవ్వరూ ఏ రైలు క్రాసింగూ ఉంచనంత శుభ్రంగా నువ్వు దాన్ని ఉంచగలగాలి' అని అన్నారు. అంటే ఎవరి పనికి వారు అంకితమవ్వాలని, శ్రద్ధాసక్తులతో చేయాలని చెప్పారు. 'ప్రతి ఒక్కరూ దేశభక్తీ, పనిలో నైపుణ్యం అలవర్చుకుంటే ఈ దేశ ప్రగతిని ఏ ఒక్కరూ అడ్డుకోలేరు' అని అనేవారు. కష్టపడి పని చేయండి, శ్రమించి చేసే పని చంపదు. మనోవ్యథే మరణానికి కారణం అని విశ్లేషించారు. 'పని చేయకుండా తుప్పు పట్టి పోవడం కంటే పని చేస్తూ అరిగి పోవడం మంచిది' అంటూ పని ప్రాధాన్యతను, గొప్పతనాన్ని ఒక్క వాక్యంలో వివరించారు.